కలాభివర్ధన గ్రంథమాల. ౩.

సాహసిక రాజపుత్రము.

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM
శ్రీవేమన
ఆంధ్రభాషా నిలయము
దక్షిణ హైదరాబాద్
1923.
HYDERABAD-DN.

ఇది

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రణీతము.

మొదటి కూర్పు.

రాయవరము.

శ్రీ భారతీ తిలక ముద్రాక్షర శాల యందు నల్లమిల్లి సత్తిరెడ్డి గారిచే ముద్రింపబడి గ్రంథకర్త గారిచే బ్రకటింపబడియె.

౧౯౧౩.

కాపీరయిట్] [వెల రు ౦-౬-౦ లు.

భూమిక.

వీర రస పరిప్లుతములగు గ్రంథములను జదువుట యందును వ్రాయుటయందును నా కభిలాష మెండు. ఉదయపుర సంస్థానము వారి చరిత్రములు వీర రస పూరితములు. భండారు అచ్చమాంబగారు వ్రాసిన అబలా సచ్చరిత్రమాలం జదువుచుఁ బతి మర ణానంతరము రామాబాయి చూపిన శౌర్య సాహసముల కచ్చెరువడి నే నీకథ నందందు మార్పులు గావించి ౨౭-౨-౧౯౧౧ తేదీ రాత్రి ౮ గంటల కారంభించి ౧౪-౭-౧౯౧౧ తేదీ రాత్రి ౯ గంటలకు రూపకముగ వ్రాసి ముగించితిని. కొన్ని యనివార్య కారణములచే నిది వ్రాయుట కింత కాలము పట్టెను. లజ్జాకర మగు ఘోషా పద్ధతికిలోఁ బడక విద్యలం గఱపిన నబల లెంతటి వారగుదురో యీ చరిత్రము వలనఁ దెలిసికొన వచ్చును. పురుషులకు వలెనే స్త్రీలకు విద్యా స్వాతంత్ర్యము గలదు. ఇది మన హిందూ మత ధర్మమునకు విరుద్ధాంశము గాదు. స్త్రీలు పురుషుల కర్థాంగలక్ష్ము లను మాట యందీయర్థము విస్పష్ట మగు చున్నది. రామాబాయి వంటి కాంతామణుల చరిత్రము లభ్యున్నతి నంద వాంఛించు చున్న యాంధ్ర సోదరీమణుల కవశ్య పఠనీయములు. ఇందలి పద్యములు కొన్ని రామదేవ విజయమునఁ జూపట్టు. అవి యిందలివే. కాని సందర్భము ననుసరించి యందును వ్రాసితిని. మఱియు నిందట నట లక్షణోల్లంఘనము గావించి యున్నాఁడ. నాసాహసమును సైరించుటకును నిందితర దోషము లేమైన నున్న వానిని మన్నించుటకును బండితులను బ్రార్థించు చున్నాఁడ.

౧౯-౩-౧౯౧౩. }
పొలమూరు, గోదావరి జిల్లా. }

ఇట్లు,
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి.

తప్పొప్పుల పట్టిక.

పుట. బంతి.	తప్పు.	ఒప్పు.
౧-౧౪	నాఁడ	నాఁడ
౨-౭	క్షత్రియుల	క్షత్త్రియుల
౫-౧౦	సచ్చట	నిచ్చట
౧౪-౧౦	వోయెనేనిని దివమ్ము	వోయెనేనిఁ దివమ్ము
౧౭-౧౩	క్షాత్ర	క్షాత్త్ర
౨౧-౧౪	పరివేపిత	పరివేష్టిత
౨౨-౬	ల్లతంబోలి	ల్లతలఁబోలి
౨౪-౪	భటుఁడయు	భటుఁడయ్యు
,,-౮	భంగురమైన	భంగురమ్మైన
౩౩-౧౫	శిపుసైన్యము	రిపుసైన్యము
౩౪-౨	వాహినిలిపు	వాహిను లిపు
,,-౭	మేపారగ౯	మేపారఁగ౯
౩౫-౩	ఈ సమస్థానము	ఈ సంస్థానము
౩౬-౨౪	క్షత్రియ	క్షత్త్రియ
౩౯-౨	యవనీశ్వరు	యవనేశ్వరు
,,-౧౧	నీకు శక్య మగునె	మీకు శక్యమగునె
౪౧-౧౮	ఆత్మశ్లాఖా	ఆత్మశ్లాఘా
౫౦-౪	క్షాత్ర తే	క్షాత్త్ర తే
౫౬-౪	కొఱ	కొఱఁ
౬౦-౨	రస	న్నో రస
,,-౧౩	పూరుషుం బలె	పూరుషుం బలెనె
౬౯-౧౬	పోరఁగ	బోరఁగ
౭౨-౧౮	పోరి పడినివి	పోరపడితివి

ఇంక నందందు స్ఖాలిత్యములున్న దిద్దికొనఁ జదువరులు ప్రార్థితులు.

ఈ నాటకమున వచ్చు పాత్రములు.

పురుషులు.

జగ మల్హార్ రాజు.

వాచస్పతి.

శివ కుమారుడు.

రామ సింగు.

అగ్బరు.

మాన సింహుడు.

స్త్రీలు.

రామా బాయి.

చంద్రావతి.

లీలావతి.

ఇంకను సందర్భాను సారముగ రాజ పుత్రయోధులు రాజ పుత్రింతలు మహమ్మదీయసైనికులు సేవకులు మున్నగువారు ప్రవేశింతురు.

1923. HYDERABAD-DN.

శ్రీ ర స్తు.

సా హ సి క రా జ పు త్త్రి ము.

ప్ర థ మాం క ము.

నాం ది.

మ. జలకేళిన్ బువ్వుఁ దోఁటలందును శరచ్చాంద్రీ విహారమ్ములన్
బాలయల్కన్ వగగుల్కు నంతిపురియందున్ మాత్రమే గాక ని
స్తులుఁడౌ కృష్ణునకున్ రణాంగణమునందున్ సైత మర్థాంగియౌ
నల సాత్రాజితి సాహసక్రియలు మీ కానందమున్ గూర్చుతన్.

(నాంద్యంతమున)

సూత్రి—(ప్రవేశించి) ఓ సభాసదులారా!

మ. ఘనసామ్రాజ్యము వైరి పాలగు గతిన్ గాన్పించినన్ దాలిమిన్
దనకుం గూరిమి వేలు పైన పతి యానన్ మీఱకే ఘోరమౌ
రణమున్ జేసి కులాభిమానమును సంరక్షించుకొన్నట్టి కా
మిని చారిత్రము నాఁడుఁ బూనితిమి కూర్మిన్ మీర లీక్షింపుఁడీ.

మారిషుఁడు—(ప్రవేశించి) బావా! ఎన్ని యిక్కట్టులు వాటిల్లినను ధైర్యమును వీడక పతి యాజ్ఞ చొప్పున సంగ్రామము గావించి కుల మర్యాదను రక్షించుకొనిన యా కాంతామణి పేరేమి? ఆమె చరిత్రమును రూపకముగ విలిఖించిన కవి యెవఁడు?

సూత్రి—మారిషా! మఱచితివా? ఆ మానవతీ శిరోమణి రామాబాయి. "సాహసిక రాజపుత్త్ర" మను పేర నామె చరిత్రమును శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి రూపకముగ లిఖించెను. అదియే మన మిప్పుడు ప్రదర్శింపఁ బోవునది.

మారి—బావా! మంచి కథ నరసితివి. నిర్మల శౌర్యవంతులగు నుదయపుర క్షత్త్రియుల చరిత్రములు ప్రదర్శనీయములు!

సూత్రి—మారిషా! నిజము పల్కితివి. సిసోదియా వంశము వారి శౌర్యము నిష్కళంక మైనదే. వారు—

గీ. అని నలుప రాఁగ రిపుల డీకొనుటె గాని
యెడఁద భీతిల్లి వెను దీయు టెపుడు లేదు
పగఱఁ గూల్చుటయో తాము పడుటొ గాని
పోరఁ జాలక పాఱిపోవుటయు లేదు.

మారి—అదేమి పుణ్యమో కాని సిసోదియా వంశమునఁ బ్రభవించిన స్త్రీ పురుషులలో శౌర్య హీను లొక్కరును గాన్పింపరు. సాహచర్యవశమున నుదయపుర రాజ పుత్త్ర వీరులను వరించెడి కాంతామణులు సైతము నట్టి శౌర్య ధైర్య సాహసముల చేతనే వెలుంగుచున్నారు. పతి మరణా నంతరము రామాబాయి చూపిన శౌర్య సాహసము లత్యద్భుతములు గదా?

(తెరలో)

దేవా! సిసోదియా వంశ క్షీర పారావార రాకా సుధాకరా!

మ. మనమం దెంచిరి పాంచ భౌతిక శరీర మ్మస్థిరమ్మంచు, శౌ
ర్య నిరూఢిన్ జనినారు మానము నెసఁగ బ్రాణమ్ముగా నెంచి, భూ

జనులం బుత్త్రుల మాడ్కిఁ గన్గొనిరి యుష్మద్వంశ్యులౌ నప్పురా
తన భూపాలురు; వారి త్రోవఁ జని ప్రోద్యత్కీర్తి నార్జింపుమా.

సూత్రి—(ఆలకించి) మారిషా! అదే జగమల్లసాహా రాజు కొలువు దీర్చినాఁడు. ఇఁక మన మిట నుండరాదు. పోదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన.

శ్రీ రస్తు.

సాహసిక రాజపుత్రీయము.

ప్రథమాంకము.

[కొలువు కూటము]

(జగదుల్లమహారాజు, వాచస్పతి, పరివారము ప్రవేశింతురు)

జగ—వాచస్పతీ!

వాచ—మహా ప్రసాదము స్వామీ!

జగ—ఈ యవనుఁడు మన పురము చెంత విడియుటకుఁ గా
ణ మేమై యుండును?

గీ. మొనసి చిత్తూరు కోటను ముట్టడింపఁ
దలఁచి వచ్చెనో; పరులను గెలిచి కొనఁగఁ
జనుచు మన వీటి కడఁ బథ శ్రాంతి తొలఁగఁ
జేసికొన నిల్చె నో కో; యోచింపుమయ్య!

వాచ—దేవా! దిల్లీశ్వరుండగు నా యగ్బరే శత్రు భూపాలు
కోటనో ముట్టడింప నిత్రోవం బోవుచు మార్గాయాసము పోవ మ
పురము బైట విశ్రమింప విడిసి యుండును. అంతియే గాని మనతో
బోర వచ్చినట్లూహింపఁదగదు. ఏమన?

గీ. చెలఁగి చిత్తూరు నిముసాన గెలుతు ననుచుఁ
దలఁచి పౌరుష లవ దుర్విదగ్ధుఁ డగుచుఁ

బలువుగ శత్రువుల్ల లోబడించి గెలువ లేక
పాఱిపోయిరి మఱల నెవ్వాండు వచ్చు?

అట్లు గాక, యే మూఢుండైన నఖర్వ గర్వాత చిత్తుండై స్వ పర బల తారతమ్యము నెఱుంగక చిత్తూరు కోటను ముట్టడించె నేని,—

గీ. కరము నావేశ మొప్ప నొక్క నిమిషమ్ము
పోరి మనతోడ ఖడ్గమ్ము భుజమి విడిచి
శరణు వేడ్చుటో, యోడుటో, చావుం గనుటొ
గాక వేఱొండు పనిం జేయం గలండె యధము!

జగ—సరియే. ఎచ్చటికో పోవుచు నచ్చట విడిసినచో వానితో మనకుం బనియే లేదు. అట్లుగాక,—

చ. స్వపరబలాబలక్రమ విచార వివేక విహీనుండోచు స
చ్చపలుండు నన్ను మారుకొని సంగరముం బొనరింప వచ్చినన్
విపులతరారియోధ తతి భీతిలి యోడం బరాక్రమించి శౌ
ర్యపటిమమీఱ నయ్యధము నాహవరంగమునందుం గూల్చెదన్.

దీనికేమి గాని వాచస్పతీ! తొలుత శత్రువుల్ల నక్కిట్లు తెలియం జేయుము.

చ. విడియుట కేమి కారణము వీటికిం జెంగట మూడు నానతిం
బడయక యే; శుమార్పణము బల్కంగ వత్తువొ తప్ప జేయుటన్
గడు వడి లేచి పోయెదవొ గౌరవ మింత నశింపకుండ; నీ
యెడందను గల్గినట్టి తలంపేమొ యెఱుంగంగం జేయుమీ వెనన్.

వాచ—చిత్తము, ఎవండురా అక్కడ? (ద్వారము దెసం జూచి) ఓరీ! అట్లు కళవళ పడెద వేమి?

సేవకుండు—(ప్రవేశించి) దేవా! ఏమి చెప్పుదును? తురగలు యుద్ధమును సూచించు ధ్వజము నెత్తినారు!

జగ — ఏమీ? ధ్వజము నెత్తినారా! వాచస్పతీ!

గీ. ఎవనినో గెల్చుకొనుటకు నేగుచుండె
ననుచు నూహించుకొను చుంటిమయ్య! మనము
కాని యీ మూర్ఖుఁ డరుదెంచె గర్వమెనఁగ
మొనసి చిత్తూరు కోటనే ముట్టడింప.

ఏమీ? ఆ యవనాధముఁ డెంత సాహసించెను!

సీ. గ్రుక్కి మార్గాన లేక సుత నిచ్చిన బిహారి
మల్లుఁ డటంచు నెమ్మదిఁ దలఁచెనో
సంగరమ్మున నోర్వఁ జాలక శరణన్న
మాల్దేవుఁ డనుచుఁ దా మదిఁ దలఁచెనో
సిగ్గించుకయు లేక చెల్లెలి నొసఁగిన
మానసింహుఁ డటంచు మదిఁ దలఁచెనో
శౌర్య మింతయు లేక శరణని బ్రతికిన
మనుజనాథు లటంచు మదిఁ దలఁచెనో

గీ. మానమే ప్రాణముగ నెంచి మసలువాఁడు
పగతుఱం గెల్వఁగాఁ జాలు బాహుబలుఁడు
ధైర్యధుర్యుఁడు నిస్తుల శౌర్యయుతుఁడు
నైన జగమల్లుహారా జటం చెఱుఁగఁడో.

కానిమ్ము, ఆ యవనాధముఁడు వీరాధివీరుఁడగు నీ జగమల్లుహారా యుని యనమాన భుజాబలమును జవి జూచుఁ గాక.

(తెరలో.)

ఓ భటులారా!

గీ. గుసగుసలు పోదు రేటికి గుంపు గూడి
యవనుఁ డని సేయ వచ్చిన యంత మాత్ర

క్షత్రియుల దాఁకి పోరాడి జయము గాంచి
స్వపురమును జేసనే నాఁడు ప్రాభవమున!

జగ—(ఆలకించి) ఓహో! సమయమున కల్లదే మేనాడు రాజ్యలక్ష్మి వచ్చుచున్నది!

(అప్పుడు రామాబాయి ప్రవేశించుచున్నది)

జగ—ప్రాణేశ్వరీ! వచ్చితివా? (అని యర్ధాసనముఁ గూర్చుం బెట్టుకొని) దేవీ!

మ. రజనీనాథ పతాకుఁడైన యగబర్త్రాణాధుఁ డెంతేనియున్
త్రిజగ ద్వీరుఁడ నంచు శౌర్యాలవ వక్రీభూత చేతస్కుఁడై
విజయోచ్ఛ్రిన్ మన కోట చెంగట మరిన్ శీత్రిల్ల రావంతయున్
గజపద్గాది బలమ్ములతో విడిసె నో కంజాక్షి! వీక్షించితే?

రామా—ప్రాణేశ్వరా! వినియునింటు. సంగ్రామమన్న మనము వెఱతుమా?

జగ—వెఱచుటా? దేవీ!

ఆ. వె. ధరణి దిరుగుఁ గాత శరధు లింకును గాత
దరణి చంద్ర గతులు తప్పుఁ గాత
యెట్టి యుద్ధమైన నెట్టి శత్రుండైనఁ
బోర వెఱవ సుమ్ము పొలఁతి నేను.

అదియును గాక, ఓ శూర నారీ రత్నమా!

ఉ. వీరరస స్వరూపమున వెల్గెడి నీవు సహాయమేమి? వి
స్తార భుజా బలాఢ్యులగు సైనికు లెందఱో కల్గులేమి? ధీ
వారిధియైన మంత్రియు సభంగుర దుర్గము గల్గులేమి? నే
జేరి విరోధులన్ రణము సేయఁగ భీతిలు టేమి కామినీ!

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923

ఇఁక నిట్లాలోచించుకొనుచుఁ గూర్చుండనేల? మంత్రివర్యా! అతి రభసమ్మున నీ వఱిఁగి సొరంగముల యందును, సొరణగండ్ల యందును, సగడ్త తిరుగుళ్ల యందును, బురుజుల మీఁదను గల సైనికులను గడుజాగరూకతతో నుండ నియమించి, తక్కుంగల సైన్యమును సర్వ సిద్ధము సేయునట్లు సదాశివరాయని కనుజ్ఞ యిమ్ము. పరశు పట్టిస కుంత తోమర భిండివాల కరవాలాదులకుఁ బదను పట్టుటకును బాణములకుఁ జికిలి చేయుటకును గమ్మరీంద్ర కనుజ్ఞ యిమ్ము. తక్కుంగల సాంగ్రామిక సాధనముల నన్నింటిని సిద్ధము సేయింపుము.

వాచ—చిత్తము.

రామా—నాథా! నేనంతయు నాయత్త పఱచియే యుంచితిని. కావున మీరు మఱల నందులకుఁ బ్రయత్నింప నక్కఱ లేదు.

జగ—(సంతోషముతో) దేవీ! ఇదివఱకే నీవు సర్వ సన్నాహం బొనరించి వచ్చితివా? ఆహా! వాచస్పతీ!

గీ. సేనలను సర్వ సిద్ధము సేయవలయు
నంచు నూహించుకొనుచుంటి నయ్యా! మనము
కాని యుంటకు మున్నె యీ కర్జమెల్లఁ
జేసె నా దేవియే చక్కఁ బెట్టి వచ్చె.

ఇయ్యది మనకు శుభసూచకము సుమా! ఇఁక శత్రువెంత బలవంతుఁడైనను నట్టి యుద్ధమైనను మనకు జయము గలుగు ననుటకు సందేహమేమి? ఓ నా పాలింటి భాగ్యదేవతా! మేవాడు రాజ్యలక్ష్మీ!

ఆ. వె. ధరణి నిన్నుఁ బోలు తరళాక్షి సతి యైన
జనున కేదియే నసాధ్యమగునె?
అగ్నిఁ బట్టి బంతి యట్లాడఁగా వచ్చు
గొండఁ బిండి గాఁగఁ గొట్టవచ్చు.

ప్రథమాంకము.

(తెరలో)

ఏమీ! దేవ బ్రాహ్మణ గో హింసా పరతంత్రుఁడగు మ్లేచ్ఛుఁడు మేవాడు రాణా వారి కోటలోఁ బ్రవేశింపఁ గోరుచున్నాఁడా?

జగ—(ఆలకించి) ఏమిది? (ద్వారము దెసఁ జూచి) ఎవఁడు రా అక్కడ?

సేవకుఁడు—(ప్రవేశించి) దేవా! ఒక తురుష్కుఁ డరుదెంచి తమ దర్శనము కోఱకు ద్వారము కడ వేచి యున్నాఁడు.

వాచ—దేవా! అక్బరు రాయబార మంపినట్లు తోఁచుచున్నది.

రామా—చేతనైనచో యుద్ధ ప్రారంభ సూచకముగ రణ భేరిని ప్రోయింపక రాయబారి నంప నేటికి? న్యాయ మార్గ సంచారి యనిపించుకొనుటకుఁ గాఁబోలు! నాథా! ఆ యవనుని రప్పించెదరా?

జగ—రప్పింపక పోనేల? ఎందుల కేతెంచెనో తెలిసికొనుట లగ్గు గాదా? సేవకా! ఆ యవనునిఁ ద్వరగఁ బ్రవేశపెట్టుము.

సేవ—చిత్తము.

(అని నిష్క్రమించి వెంటనే తురుష్కునితోఁ బ్రవేశించి)

వారే మహారాణావారు. (అని చూపును)

తురుష్కుఁడు—సలాము రాజా!

జగ—సంతసంబాయె. అట నాసీనుఁడ వగుము.

తురు—(కూర్చుండి) రాజా! సేమమే గద?

జగ—మాపై మీకుఁ గల మహా కటాక్షమునకు సంతసించితిమి!

రామా—మేవాడు ప్రభువులకును మహమ్మదీయులకును నీ స్నేహ మెప్పటి నుండియో!

వాచ—ఓయీ! వెఱ్ఱి పోకడలకుఁ బోక నీ రాకకుఁ గారణ మేమో తెలియింపుము.

తురు--మీరు తొందర పడు చున్నారు. ఫాదుషావా రిప్పుడు లక్ష సిబ్బందితోఁ జైత్ర యాత్ర సేయ వచ్చినారు.

రామా--ఈ లక్ష సిబ్బందియుఁ బిట్టలను గొట్టుటకేనా?

తురు--పిట్టలను గొట్టుటకో, దిట్టలను గొట్టుటకో.

జగ--ఓయీ! నీ దౌత్యము ధౌర్త్యముగఁ బరిణమించుచున్నది. జాగ్రత్తసుమా!

తురు--జాగ్రత్తయే లాభ దాయకము. త్వరపడిన లాభము లేదు. ఎల్లఱు జాగ్రత్తగా నుండవలసినదే. ఫాదుషా వారి సందేశము నాలింపుఁడు. "మా సార్వభౌమత్వము నంగీకరించి, మా సామంతులరై, యేఁటేటఁ గప్పము సెల్లించు చుండవలెను. లేకున్న యుద్ధమునకు సిద్ధముగా నుండుఁడు"

వాచ--ఇంతియేనా నీ రాజు నాదేశము?

తురు--ఇంతియే. మీ యభిప్రాయమేమో ఫాదుషా వారికిఁ ద్వరగఁ దెలియఁ జేయుఁడు. నాకు సెలవొసంగుఁడు.

జగ--పోయిరమ్ము.

రామా--అగ్బరు నాదేశమును యథా నిర్దిష్టముగ నెఱవేర్చిన నీవు సన్మానింపఁ బడుదువు గాక!

(తురుష్కుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

జగ--వాచస్పతీ! చూచితివా తురుష్కుని సాహసము! వీని చక్రవర్తిత్వము సంగీకరించి యేఁటేట మనము కప్పము చెల్లించు చుండ వలెను గా!

గీ. మనము శౌర్య హీనుల మంచు మదిఁ దలఁచెనో
కరి భారత వీరుల నాహవమునఁ

దునిమి కోటఁ జేకొను టెంత యని తలఁచెనో
ఎంత సాహస మొనరించె నెడఁదఁ దురక.

దేవీ! వీని బెదరింపులకు జంకి పోరఁ జాలక మనము కప్ప మిచ్చెదమా?

రాణా—హృదయవల్లభా! ఏమంటిరి? మన మక్బరునకుఁ గప్ప మిచ్చెదమా?

ఉ. ఎంతటి మాట బల్కితి రిసీ! యవనుం డన నెంత? దుర్భరా
నంత పరాక్రమక్రమ సమన్విత సైన్యము గల్గి; వాని సా
మంతులమై యెడంద నభిమాన మొకింతయు లేక తత్పరా
క్రాంతులమై చరించెదమె కప్ప మొసంగి చితూరు కోటలోన్.

జగదేకవీరుఁడగు బాప్పారావలు వంశమున నుదయించి మానధనుల గు ఖుమాణ్ సమరసింహ, భీమసింహ, లక్ష్మణ సింహ, క్షేత్రసింహ, మోకల్ రాణా, కుంభరాణా, రాయమల్ల సంగరాణా, రత్నసింహాది మహా వీరాధి వీరులచేఁ బరిపాలింపఁబడి కులక్రమ లబ్ధమగు మేవాడు రాజ్యమునే పాలించుచు యోధాన యోధులని పేరు వడిసిన మీరేమి తురుష్కునకు సామంతులగుటేమి? కప్ప మీయకున్న యుద్ధము సేయునా? సేయుఁ గాక.

గీ. అరయ వాఁడెంత? వాని సైన్యం బదెంత?
మొనసి చిత్తూరు కోటను ముట్టడించి
మనల నోడించి కప్పమ్ముఁ గొని స్వపట్ట
ణాభిముఖుఁడై యసుఱు తోడ నరుగఁ గలఁడె?

జగ—దేవీ! ఔను. సిసోదియా వంశము వారు ప్రాణమునే కన్న మానమునే యెక్కుడుగఁ దలంచువారు. అట్టి సత్కులమునఁ బుట్టి నే నేల కుల మర్యాదను దప్పెదను?

మత్తకోకిల.

వీర వంశమునం జనించితి వీరవర్యుఁ డటంచు నేఁ
బేరు గాంచితి; వైరి మార్గుని వీడఁ బోరెదఁ గాని యీ
పేరు మాఱ రణమ్ము సేయఁగ భీతిఁ జెంది విరోధికిన్
గోరు కప్ప మొసంగి వానికిఁ గొమ్మ! పోష్యుఁడ నౌదునే?

మనము భయపడెద మని కాఁబోలు షాదుషా లక్ష సిబ్బందితో దండెత్తి వచ్చె ననినాఁడు! మంత్రీ! మన సైన్యమెంత?

వాచ--దేవా! మన సైన్యమా! ఎనుబది ఫిరంగులు. అవి గాక నాలుగు వేల యేనుఁగులును, బది వేల గుఱ్ఱపు దళమును, బదునాలు వేల కాల్బలమును మొత్తము ముప్పది వేలు మాత్రమే.

జగ--అద్దిరా! రిపు సైన్యము మన సైన్యమున కంటె రెండు రెట్లధికముగ నున్నదే! అబ్బా! వాచస్పతీ! ఈ కొలఁది సైన్యముతో మన మా యవనుని గెలువ గలమా?

వాచ--దేవా! అదెంతపని? ఆ యవన సైనికు లెల్లను నలీక శూరులే సుండీ! లక్ష మంది సైనికు లుండుటే వైరి వాహిని పరాక్రమ శూన్యమని తెలియు చున్నది.

శా. యవనుని సైన్య మెంతయిన నయ్యెడఁ గావుత మైన నేమి? యా
హవ మొనరింపఁగాఁ దొడఁగు నప్పుడు చూతురు గాత రాజపు
త్త్ర వర చమూ నికాయ బల ధైర్య పరాక్రమ శౌర్య సంపదల్
వివరముగా; విరోధి పృథివీ పతి సైన్యము మట్టు వెట్టదే?

రామా--జీవితేశ్వరా! మన సైన్యము స్వల్పమని శంకించు చుంటిరా? అట్లైనటికిని శంకింప వలదు. ఏలన?

గీ. అహిత సైన్య మదెంతైన నగును గాత
సాహసమ్మున మనకు లొంగుట నిజము,

కనఁగఁ గడవంత గుమ్మడి కాయ చిన్న
కత్తి పీటకు లొక్కుగాఁ గాదె నాథ!

జగ—ఔనౌను. ఓకుమారనారీరత్నమా! చక్కఁగాఁ జెప్పితివి.

చ. కుధర నిభమ్ములై జనులకుం గడు భీతిని గొల్పునట్టి వా
రిధి జనియించు వీచు లవలీలఁ దుకా తుకలై చనంగ న
మ్మథన నగంబు పోలిక నమందగతిన్ జరియించు నోడ నం
బుధి నడుమన్ బుడుంగు మని ముంచెడిఁ గాదె రవంత రంధ్రమే.

అదియునుఁగాక, కొలఁది మందియే యైనను మన సైనికులు,—

గీ. మానమే ప్రాణముగ నెంచి మసలు వార
లెన్న నాయెడ భయ భక్తులున్నవారు
వీరు లాహవ శాస్త్ర ప్రవీణు లహిత
సముదయముఁ జక్కఁ జేసెడి సాహసికులు.

SREE VEMANA ANDHRA BHASHA NILAYAM HYDERABAD-DN. 1923.

అదట్లుండ,—

ఉ. ఆహవమందు శాత్రవుల యగ్గలికమ్మున కోపకే, నిరు
త్సాహతఁ బాటిపోవు నిజ సైనికులం బరువెత్తనీక ప్రో
త్సాహము గల్గఁ జేసి కడు శౌర్యము గొల్పి విరోధి సేన నీ
వోహటిలంగఁ జేసెద వహో యని వీరులు సన్నుతింపగన్.

నీవు ప్రోత్సహించిన మేకయైన బెబ్బులి యగును. అట్టి నీవు చెంత నుండ సైన్య మెంత స్వల్పమైన నేమి? సైన్యము సంగతి యట్లుండనిమ్ము. ఓ గంధ సింధుర రాజగమనా!

ఉ. అగ్ని శిఖా నిభమ్ములగు నాయుధముల్ ధరియించి యుద్ధసం
లగ్న మనమ్మునుం గని వెలందిరో! మంత్రియు నీవు నేను ద్రే
తాగ్నుల భంగి నొప్పుచు నహంకృతితోఁ గదనం బొనర్చుచో
భగ్నము సేసి వైతు మరి పార్థివ శుష్కచమూ మహాటవిన్.

వాచ——మహారాజా! మీకు మేమంగళమును గావలయునా? మీరు రణరంగమున నిలువ మఱల నెప్పుడైనఁ జేత ఖడ్గము ధరింపఁ గలరఁడా?

జగ——వాచస్పతీ? నేను సమర్థుఁడనో యసమర్థుఁడనో, సమర్థుఁడైనను నసమర్థుఁడైనను బ్రయత్నము సేయుట మనుజునకు విధి. «యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోష» యని మనలో నొక సూక్తి కలదు గదా? నా చేత నైనంత దనుకఁ బోరెదఁ గాని వెనుదీయను.

ఉ. ప్రాణము నిల్చెనేని నగబర్బరపాలుని మట్టుపెట్టి, ది
ల్లీని వశమ్ము సేసికొని లీలఁగ నేలెద నెల్ల రాజ్యముల్
ప్రాణము పోయెనేని దిదివమ్మును జేరి సురేంద్రుఁ ద్రోసి, మే
లౌ నని దేవతల్ పొగడ నా సుర రాజ్యము లీల నేలెదన్.

రామా——వహవా! నాథా! అదియే పౌరుషము! చావున కిన్ని చావులు లేవు గదా? క్షణ భంగురములగు తనువుల కాశపడి మేవారు రాజ్యాధీశ్వరులు పౌరుష శూన్యులని పెద్ద దూఱు వడయ నేల?

జగ——దేవీ! పౌరుషము కంటెఁ బ్రాణము గొప్పదే? పౌరుష హీనుండై బ్రతుకుట కంటెఁ జచ్చుట మేలు. అప్రతీప ప్రతాపుఁడనయ్యు నాటి వానికి సామంతుఁడనై యుండనేల! పర రాజునకు సామంతులై యుండుట కన్న సిసోదియా వంశము వారి కపకీర్తి గలదా? యుద్ధము సేసెద. పగతుని గెల్చెద. లేకున్నఁ జచ్చెద. అంతియే గాని యుత్తమ క్షత్త్రియుఁడనైన నే నక్బరునకు సామంతుఁడ నగుటకు సమ్మతింపను. ఉత్తమ క్షత్త్రియ కుల సంజాతులకు యుద్ధమునకుఁ బోవుట పెండ్లికిఁ బోవుట వంటిది.

వాచ——నిజము నిజము. సంగ్రామము సేసినఁ బ్రజలకు నలుగుడు గలుగునని సందేహించుచుంటిమి గాని మనము మాత్రము పోర వె

ఱతుమా? గెల్చి రావలె, చచ్చి పోవలె.

జగ—సంగ్రామము సేసిఁ బ్రజలకు నలుగుడు గలుగునా? అబద్ధము. మన మిప్పు డగ్బరునకు సామంతుల మైనచో నిజముగ మన ప్రజలకు మనమే యిక్కట్టులు గలిగించిన వార మగుదుము. మహమ్మదీయ ప్రభుత్వము నందలి హిందూ ప్రజ లనుభవించుచున్న సౌఖ్యములను జూచుచుంటివి గదా?

సీ. అవిలంఘ్యమైన మతాచారమునకు జు
ట్టుంచుకొన్నను గప్పు మొనఁగ వలయు
నాజాతి యీజాతి యనక గో మత్స్యాది
పలల మెల్లను భుజింపఁగ వలయును
నెంత గౌరవమున్న హిందువైన గులాము
నకును వంగి సలా మనంగ వలయు
విగ్రహారాధన విడిచి మసీదులఁ
దివికి యల్లాను బ్రార్థింపవలయు
గీ. వైభవము మీఱఁగా నుత్సవములఁ జేసి
కొన వలను గాదు, కృషి సేసికొని సుఖమ్ము
నొందఁగా రాదు, యవన ప్రభుత్వమందు
హిందువులు గాంచు సౌఖ్యమ్ము లివియ సుమ్ము.

రామా—వాచస్పతీ! ముఖ్య విషయ మింకొకటి గలదు.

మ. అకటా! చెప్పఁగ నోరు రాదు నిజ గేహమ్ముల్ బెడంబాసి వీ
ధికి నేతెంచెడి హైందవాంగనను బాతివ్రత్య సమ్మానితన్
వికచాంభోరుహపత్రనేత్రఁ గని వెన్వెంటన్ రవంతైన నం
జిక లేకేకొని పోవుచుందు రకటా! చెన్నంటువై మొగలుల్.

జగ—ఔ సౌను. ముఖ్య విషయమే యిది. మంత్రీ! మహమ్మ

దీయ ప్రభుత్వము నందలి హిందూ కాంత లెట్టి యిక్కట్టు లనుభవించు చున్నారో నీ వెఱుంగవా?

రామా—ప్రాణేశ్వరా! సిసోదియా వంశపుఁ గీర్తిని నిలుపుటకును, ముఖ్యముగ మేవాడు రాజ్యము నందలి హైంద వాంగనా మణుల మానము గాపాడుటకును మన మీ యక్బరు నెదిరించి సంగ్రామమే చేయవలయును. కాని సామంతులము కాఁ గూడదు. సిసోదియా వంశము వా రభిమాన ధనులని యక్బరు గుర్తెఱుఁగుఁ గాత.

జగ—దేవీ! అదియే మన విధి కృత్యము. మంత్రివర్యా! మన యభిప్రాయమును యవనున కెఱిఁగింప వలయును గదా?

వాచ—చిత్తము. ఎఱిఁగింపవలెను.

జగ—అందుల కేరి నంపిన బాగుండును?

రామా—నాథా! రాయబారము కొఱకు పోవ మన శివకుమారుఁడు చాలఁ గాలము నుండి ముచ్చట పడు చున్నాఁడు.

జగ—ఔను. వాచస్పతీ! శివకుమారుని రప్పింపుము.

వాచ—చిత్తము. (ద్వారము దెసఁజూచి) ఎవఁడురా అక్కడ?

సేవ—(ప్రవేశించి) చిత్తము. ఆజ్ఞ గొనుసంగుఁడు.

వాచ—రాజాజ్ఞయని శివకుమారుని దోడి తెమ్ము.

సేవ—చిత్తము.

(అని పోయి వెంటనే శివకుమారునితోఁ బ్రవేశించుచున్నాఁడు)

శివ—జయము జయము మహారాజా!

జగ—శివకుమారా! అక్బరు మనపై దండెత్తి వచ్చె వింటివా?

శివ—చిత్తము. వచ్చినాఁడు. పురాకృత మనుభవించును. కాని మనము జంకెదమా?

గీ. ఉత్తమ క్షాత్ర కులమున నుద్భవించి

శూరుల మటంచు నెంతేనిఁ బేరు గాంచి
వైరి భూమీశుఁ డసి సేయ వచ్చి నంత
వెఱతుమే పోర మనము? పృథ్వీ బిడౌజ!

జగ—వెఱచుటా? శివకుమారా! అగ్బరొక్కఁడే కాదు. నూర్గు రగ్బరులు దండెత్తి వచ్చినను మనము వెఱతుమా?

రామా—శివకుమారా! అగ్బరు చెంతకు రాయబారిగఁ బోయి వచ్చెదవా?

శివ—(ఆనందముతో) మహారాణీ! నే నంతటి యదృష్టవంతుఁడనా?

వాచ—శివకుమారా! మాటలు చెప్పుట గాదు. చేసి చూపవలెను. అగ్బరు కఱకుఁ దురకయని యెఱుఁగవా?

శివ—ఆర్యా! బ్రాహ్మణ క్షాత్ర తేజోభిరాములగు మీ రెఱుంగని దేమున్నది? అవసరము వచ్చినప్పు డగ్బరు రాజపుత్త్రుని కంటెఁ గఱకు గలవాఁడా?

గీ. మృదువు గల్గిన వానితో మృదువుఁ జూపుఁ
గఱకు గల్గిన వానితోఁ గఱకుఁ జూపు
నక్రమము సేయుటకు మాత్ర మనుమతింపఁ
డిలను రాజ పుత్త్రుని సాటి గలరె యొరులు?

కావున మహారాజా! నా కృత్యమెద్దియో సెలవిండు.

జగ—ఓ బాలవీరుఁడా! నీ వా యగ్బరు చెంతకుం బోయి వానితో మా మాటలుగా నిట్లు చెప్పుము.

గీ. బ్రతికియున్నంత వఱకును రాజ పుత్త్ర
లహిత నృపులకు సామంతులగుట కల్ల;
అడలి బెదరింపులకు మాన మొడలఁ జేసి

కష్టము నొసంగుటయు నంత కంటెఁ గల్ల.

కావున నో మ్లేచ్ఛుఁడా!

ఉ. మంచియుఁ జెడ్డయుం గనక మా పురి చెంగట సేనతో విజృం
భించి దురమ్ము సేయుటయొ బేడిగముం గొనుటో యొనర్పఁగా
నెంచి ముదమ్మునఁ విడిసితీవు; సరే యిఁక మాన నేటికిఁ
గొంచక యుద్ధమే సలుపఁ గోరిక యయ్యెడి పోర నిల్వుమీ.

కాని యొక్క విషయము మాత్రము నీవు ముఖ్యముగ గమనింప వలెను.

గీ. మంచియో చెడ్డయో విక్రమించి సంగ
రమ్ము సేయఁగ నుంటిమి మమ్ముఁ జంప
వలయు, మీరైనఁ జావంగ వలయుఁ గాని
రణము విడనాడి పాఱిపోరాదు సుమ్ము.

పొమ్ము. ఈ మాటలనే వానితోఁ జెప్పిరమ్ము.

రామా—శివకుమారా! అగ్బరుతో నా మాటలుగాఁ గూడ నిట్లు చెప్పుము.

గీ. వచ్చినాఁడవు మా కోటఁ బట్టుకొనఁగ
నెలమిఁ గొండంత యాసతో; నెవరు జయము
గాంతురో చెప్పఁ జాలము; కాని రణము
మాని పోకుము తలవంపు లౌను మాకు.

పొమ్ము. మాపల్కులను నిర్భయముగాఁ జెప్పి రమ్ము.

శివ—మహారాణీ! నిర్భయము గాకేమి?

ఉ. ఉత్తమ రాజ వంశమున నుద్భవ మందితి, భూరి శౌర్య సం
పత్తిని గాంచినాఁడ, నసమాన భుజా బల శౌర్య ధైర్య సం
పత్తికి స్థాన భూతులగు పార్థివ శేఖరు బంట నట్టిచోఁ

జిత్తమునందు నే భయముం జెందెదనే? యరితోడఁ బల్కుచోఁ.

అమ్మా! నా సామర్థ్యమును నేను చెప్పుకొనుట గాదు. చూచెద దరు గాత.

వాచ—శివకుమారా! జాలమేల? వేగఁ బోయి రమ్ము.

శివ—చిత్తము. మహారాజా! నాకు సెలవొసంగుఁడు.

జగ—జాగ్రత్తగఁ బోయి రమ్ము.

రామా—శివకుమారా! నేఁడే యుద్ధారంభ మని యగ్బరు తోఁ జెప్పి రమ్ము.

శివ—మహారాణీ! సెలవైనచో నిప్పుడే కయ్యము గలిపి వచ్చెద.

రామా—(మందహాసము గావించి) పోయిరమ్ము.

శివ—చిత్తము. (అని నిష్క్రమించు చున్నాఁడు)

జగ—మంత్రివర్యా! మనము గూడ యుద్ధ సంనద్ధులమై యుండవలయును గదా? ప్రళయ సమయ ఘనాఘన గర్జారవ సదృశారావ మగు మన రణ భేరిని మ్రోయింపించి సిద్ధముగ నుండుము.

వాచ—చిత్తము.

(అని యందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది ప్రథమాంకము.

శ్రీ ర స్తు.

సాహసిక రాజపుత్త్రికము.

ద్వితీయాంకము.

(ఫకీరు వేషముతో ఫిడేలు పట్టుకొని రామాబాయి ప్రవేశించుచున్నది)

రామా—(తన వేషమును బరీక్షించుకొని తనలో) ఎంత మాత్రము నెచ్చు తగ్గులు లేక నా ఫకీరు వేషము చక్కఁగ నున్నది. నేను స్త్రీ నని తెలియక పోవుటయే గాక మాయ ఫకీరు నని యితరులకు బొత్తిగాఁ దెలియదు. ఈ వేషముతోఁ బోయి యెదుట నిల్వ నా ప్రాణేశ్వరుండు సైతము నన్నానవాలు పట్టఁ జాలక పోయెను. ఇఁక నన్నెవ్వరు గుర్తింపఁ జాలెదరు? కాని నేను గుప్తముగా నుంచుకొనిన కట్టారి పైకిఁ గాన్పించుట లేదు గదా? (చూచి) లేదు. నా వేష మంతయు ననితర వేద్యముగనే యున్నది. నా చింతిత కార్యము గూడ నిర్విఘ్నముగ నెఱవేఱ వలయును. నేఁ డవక్ర పరాక్రమ శాలియగు మదనమోహనుఁడు ప్రగ్గుటచే రాజపుత్త్ర సైనికు లోకింత యుత్సాహము దక్కియున్నారు. వారి నిరుత్సాహమును బోఁగొట్టఁ దలఁచి ప్రాణేశ్వరుని చెంతకుఁ బోయి,—

గీ. తురక బంటులు భీతిల్లి తొలఁగి పోవ
నడరి భారత సైనికు లరిసె మంచ
మాయ వేసము గైకొని పోయి యిపుడ

యగ్బరుని ద్రుంచి వచ్చెద నానతిండు.

అని ప్రార్థించి సెలవు బడసితిని. మఱియు నా నాథుఁడు " నీవు కుసుమ కోమలివి. ఉత్కృష్ట కార్య నిర్వహణ భారము మీఁద వైచికొని యున్నావు. నీ చింతిత కార్య ప్రయత్న మెట్లు పరిణమించునో దురూహ్యము. ఈయవసరమున మానభంగ మగునట్టి ప్రసంగము వచ్చిన యెడల రాజపుత్త్ర స్త్రీల కుచితమగు నాత్మహత్య గావించుకొనుటకును లేకున్న నగ్బరుని బొడిచి వేయుటకును కటారి నతిగుప్తముగా నుంచికొని వెళ్లు " మని యాజ్ఞాపించెను. అతి జాగరూకత తోడను ధైర్యసాహసముల తోడను నే నీ కార్యమునఁ బ్రవర్తించెదను. ఆవల దైవ యోగ మెట్లున్న నట్లగును. (ముందుకుఁ జూచి) అల్లవే మహమ్మదీయుల శిబిరములు. అపారమగు నీ శరత్కౌముదీ లహరి నా తెల్లని పట కుటీరములు తేలి యాడుచు మనో మోహనములై విలసిల్లుచున్నవి. నిర్విఘ్నముగ నే నీ శిబిరముల నన్నింటిని నతిక్రమించి యగణ్య భట పరివేషితమగు నగ్బరున్న డేరాలోఁ బ్రవేశింపఁ గలిగితి నేని నా ప్రయత్నము నెఱవేఱిన ట్లే. ఇఁక నే నాలస్యము సేయరాదు. నా యెడల నేరికి ననుమానము కలుగకుండు నట్లే మార్గమునఁ గాక యెక్కడ నుండియో వచ్చు చున్న ట్లర్థమగుట కా త్రోవ నరిగి యవన శిబిరముల చెంతఁ బ్రత్యక్ష మయ్యెదను. పగలు యుద్ధముఁ జేసి యెంత యలసియున్నను నీ శారద చంద్రికా విహారముచే నా యలసట కొంత వఱకు వోవును కాన నా గాన మగ్బరునకుఁ బారవశ్యము గలిగించి విధి కృత్య నిర్వహణమున నాకు సాయపడ వచ్చును.

(అని నిష్క్రమించుచున్నది)

ఇది విష్కంభము.

(ఒక శిబిరమున నగ్బరు, మానసింహుఁడు, ఒక భటుఁడు

ప్రవేశించుచున్నారు.

అగ్బ—మేలు మేలు! తరువాత నేమి జరిగినది?

భటు—కన్నులనుండి క్రోధాగ్ని కీలా విస్ఫులింగమ్ములురల విద్యు ల్లతం బోలి తళతళలాడు దీర్ఘ కరవాలములం ద్రిప్పుకొనుచు మన సైనికు లెల్లయు రాజపుత్ర వీరులపైఁ బడి పల్లార్పఁ దొడఁగిరి.

అగ్బ—బాగు బాగు! తరువాత?

భటు—అట్లు రౌద్ర మూర్తులై విజృంభించుచున్న మన సైనికుల రాపిడికిఁ దాళఁజాలక వైరి వీరులు వెనుదీయఁ జొచ్చిరి.

అగ్బ—(ఆనందముతో) మహమ్మదీయుల శౌర్యాగ్ని కీడు గలదా? తరువాత?

భటు—క్షత్రియ వీరు లట్లు వెనుదీయుచుండుటం గాంచి వారి నాయకుండగు మదనమోహనుఁడు “ పోకుఁడు పోకుఁడు. పోటు బంటులయ్యు, రాజపుత్ర సైనికులయ్యు నట్లు తురుష్కులకు వెనుదీసెద రే? మఱలుఁడు మఱలుఁ ” డని గంభీ రాట్టహాసముతోఁ బ్రోత్సహించుచు బడబాగ్ని జ్వాలలనీనుచున్న నిశిత ఖడ్గమును ద్రిప్పుకొనుచుఁ బ్రత్యక్ష దండ ధరుని పగిది మండి పడుచు మన సైన్యమునల్లకల్లోలము సేసివైచెను.

అగ్బ—మదనమోహనుఁ డంతటి వీరుఁడా?

మాన—సార్వభౌమా! మదనమోహనుఁ డసామాన్య వీరుఁడు. అట్టి వీరులు చిత్తూరు దుర్గమున ననేకులున్నారు. అట్టి వీరులుండుట చేతనే యాకోట యింత వఱకు నొరుల వశము కాకుండ నున్నది. అట్టి వారితోఁ దలపడుటచే దేవర వారి పౌరుషము నిక్కముగఁ బ్రకాశింపఁ గలదు.

అశ్వ—మానసింహా! ఈ యుద్ధమెట్లు పరిణమించునని నీ యభిప్రాయము?

మాన—ఓ హిందూ దేశ చక్రవర్తీ! దేవర వారి మనోభీష్ట ప్రకారముగఁ గాక నేఁడొక రీతి నెట్లు పరిణమించును! ఎంతటి వీరులను గల్గియున్నను మేవాడు రాణా మిమ్ము జయింపఁ గలఁడా?

మ. అలఘుగాఢార పరాక్రమ మ్మయిన సైన్యమ్మున్న, దీవ్య ద్భుజా
బలవంతుం డయినన్ స్వయమ్ము, బలవ త్ప్రత్యర్థి దుర్భేద్యమై
బలితమ్మౌ ఘన దుర్గముండినను మేవాడీశ్వరుం డారయన్
శలభ ప్రక్రియ భగ్గుపోఁడె వడి యుష్మ చ్ఛౌర్య కల్పాగ్నిలోన్.

అశ్వ—(శిరః కంపము గావించి) మానసింహా!

గీ. కత్తిచేఁబట్టి భీమ సంగ్రామ సీమఁ
బ్రాఢిమ్మై నిల్వఁగన్నంత వఱకె కాని
అడరి నిల్చిన నాదు శౌర్యాగ్ని శిఖల
భస్మమై పోదె వైరి భూపాల వనము.

సేవకా! తరువాత నేమి జరిగినది?

భటు—మదనమోహనుని యుద్ధతత్త్వమున కోర్వఁజాలక మన సేన నలు మొగంబులఁ జెల్లా చెదరుగఁ బాఱిపోవు చుండ సేనాని యసఫ్ ఖానుండు చూచి రోషకషాయితాక్షుండై మదన మోహను నెదుర్కొనియెను.

అశ్వ—తరువాత?

భటు—అట్లు మదనమోహనునితో నెదుర్కొని యువక్ర పరాక్రమ మేపార నత్యద్భుతముగఁ బోరి తుద కసఫ్‌ఖానుఁడే వెనుదీయుటకు సిద్ధ పడెను.

అశ్వ—ఏమీ? అసఫ్‌ఖానుఁడే వెను దీయ సిద్ధ పడెనా?

చ. అనుపమ సత్వ సంపదల కాకరమా యవనాన్వయమ్మునన్
జననము గాంచి, ధైర్య బల శౌర్యయుతుండయి, వైరి భూప మ
ర్దను భటుఁ డయి నించుక ప్రతాపము గల్గిన రాజ పుత్రుతోఁ
బెనఁగి దురమ్ము సేయుటకు భీతిలి తా వెనుదీయ నెంచె నే?
రణరంగభీరులకుఁ గాలాంతకుం డని నన్నెఱుఁగఁడు కాఁబోలు!

మాన——అన్నా! అసఫ్ఖానుఁ డెంత పౌరుషము లేని పని సేసెను.

సీ. కనఁగ క్షణభంగుర మైన తనువు కొఱకు
నాశ విడఁజాల నట్టి వాఁ డహిత వీరు
నని జెనకఁ గూడ దట్లు; డీకొనిన వాఁడు
పాఱిపోరాదు; పోవుట పౌరుషమ్మొ?

భట——(తనలో) తా నేమో మహా వీరుఁడనని మానసింహుఁడ సఫ్ఖానుని దెప్పఁ జొచ్చినాఁడు! పాదుషా వారితో నెదిరించుట కోఱవి తోఁ దలఁ గోఁకి కోనుట నంటి దని యెఱింగి వారి యనుగ్రహము నాశిం చి తన చెల్లెలిని సలీము రాకొమరున కిచ్చిన మానసింహుఁడు నొక వీ రుఁడే నా?

అక్బ——తరువాత నేమి జరిగిన దిరా?

భటు——దేవా! అసఫ్ఖానుఁడు పాఱిపోవ యత్నించు చున్నాఁడని యెఱింగి యొక్క దెబ్బన మడియించుటకు మదన మోహనుఁడు ఖడ్గ మె త్తెను.

అక్బ——(ఆత్రముతో) తరువాత తరువాత?

భటు——సార్వభౌమా! ఏమి చెప్పుదును? అసఫ్ఖానుని దునుము టకు మదనమోహనుఁడు ఖడ్గము నెత్తఁగనే యెటునుండి వచ్చెనో గాని మన భటుఁ డొకఁడు క్రొచ్చురఁ జనుదెంచి మదన మోహనుని దక్షిణ హ స్తమునఁ గృపాణ సహితముగఁ గ్రిందఁ బడఁ గొట్టెను, ఆ దెబ్బతో బిగి

ఆంధ్ర భాషా నిలయము దక్షిణ హైదరాబాద్ 1923 HYDERABAD-DN.

వడలి సంతాపభరమ్మున నిట్టూర్పులం బుచ్చు[illegible] వెస్తాపస్ని నసఫ్ఖానుఁ డొక్క వ్రేటున సంహరించెను!

అగ్బ—ఆహా! అసఫ్ఖానుఁ డెంతటి వీరాధి వీరుఁడు! మానసింహా! మదనమోహనుని కరమును ఖండించిన సైనికు నిటు రప్పింపుము.

మాన—చిత్తము (అని ద్వారము దెసఁ జూచి) ఎవఁడురా అక్కడ?

సేవ—(ప్రవేశించి) చిత్తము. మహాప్రభూ! ఆజ్ఞకై వేచి యున్నాఁడ.

మాన—మా శిబిరములో నున్న మహమ్మద్ఖాను నిటకు రా నాజ్ఞ యని తెలుపుము.

సేవ—చిత్తము.

(అని పోయి వెంటనే మహమ్మద్ఖానునితోఁ బ్రవేశించును)

మహ—(అగ్బరునకు మానసింహునకు సలాములొనర్చి నిలుచును)

అగ్బ—మహమ్మద్ఖానుఁడా! నీ తెగువకు సంతసించితిమి. మన సైనికుల కుల్లాసము గల్గునట్లుసహాయ శూరుఁడగు నొక్క రాజపుత్త్ర సేనాధీశ్వరుఁడు మడియుటకుఁ గారణమైతివి. మేలు మేలు! మానసింహా! వీనికిఁ దగు పారితోషిక మొసఁగునట్లు కోశాధిపతికి వ్రాసి నీ వేగి రేపటి సంగ్రామ క్రమమును సైనికుల కెఱింగింపుము.

మాన—చిత్తము.

(అని మహమ్మద్ఖానునితో నిష్క్రమించు చున్నాఁడు)

అగ్బ—(తనలో) అద్దిరా! రాజపుత్త్రుల పరాక్రమము! ఆఱు దినములనుండి యపారమగు మా వాహిని నెదిరించి యత్యద్భుతముగఁ బోరుచున్నారు! తుదవఱకు నీ ధైర్య సాహసములతో క్షత్త్రియులు పోరఁ గలరా? అబద్ధము! బాల్యము నుండియు నపజయమెట్టిదో యెఱుం

గని వీరాధి వీరుఁడగు నక్బరు చెంతనా క్షత్త్రియుల యాటలు సాగుట?

(తెరలో)

నేను ఫాదుషాను జూచి యాశీర్వదింప వచ్చితిని. నన్నాతని చెంతకుఁ గొనిపొండు.

అక్బ—(తనలో) నన్నాశీర్వదింప వచ్చిన యీ మహానుభావు లెవరై యుండుగు?

సేవ—(ప్రవేశించి) దేవా! ఒక ఫకీరు దేవర దర్శనమును గోరుచున్నాఁడు.

అక్బ—పూజ్యులగు వారిని శీఘ్రముగఁ బ్రవేశ పెట్టుము.

సేవ—చిత్తము.

(అని పోయి ఫకీరు వేషముతోనున్న రామాబాయితోఁ బ్రవేశించి)

వారే ఫాదుషా వారు.

రామా—(తనలో) చూపవక్కఱ లేదు. నా కటారి ప్రేఁటున కు గుఱిగా నున్న మ్లేచ్ఛుని నే నెఱుంగుదును.

అక్బ—(ఎదురేగి) మహాత్మా! సేవకుఁ డిదే ప్రణామిల్లుచు న్నాఁడు. (అని వంగి సలాము చేయుచున్నాఁడు)

రామా—

గీ. విశ్వమున నెల్ల చోటుల వెలసియుండి
జను లొనర్చెడి కృత్యముల్ గనుచు నుండి
పాపులకు శిక్షఁ జేయుచు భక్తవరులఁ
బ్రోచు నల్లా సతమ్ము నిన్ బ్రోచుఁ గాక.

అక్బ—మహాత్ముల యాశీర్వచనము శిరసా వహించినాఁడ.

రామా—ఓ అక్బర్! నీవు మేవాడు రాజ్యాధీశ్వరులచేఁ గప్పము గొన వారి దుర్గమును ముట్టడించి సామోపాయముచేఁ గార్యము

చక్కఁ బడమి వారితో సంగ్రామము సేయుచున్నావని మాకుఁ దెలియ వచ్చినది. యుద్ధరంగమున సంచరింప వలసి వచ్చుటచే నీ విప్పు డెంతై న నలసి యుందువు. శ్రమ నపనయించి యుల్లాసము గూర్చుటలో గాన మును మించినది మఱి యొకటి లేదు. అట్టి గాన విద్యలో నా కనంత వైదగ్ధ్యము గలదు. కావున నా శక్తి కొలఁది ఫిడేలు వాయించి యీ శ్వర భజన గావించి నీ కానందమును గలిగించి నా విధి కృత్యమును నె ఱవేర్చుకొందమని యిట్లు వచ్చితిని.

అగ్బ—చిత్తము. రస పుత్రులకును మాకు నిప్పుడు దారుణ సం గ్రామము జరుగుచున్నది. ఈ మహా యుద్ధ మెట్లు పరిణమించునో గా ని మీరు సెల విచ్చినట్లు నే నిప్పుడు మిక్కుటముగ నలసి యున్నాఁడను. నావంటి వారి కిట్టి పట్టుల గాన శ్రవణ మావశ్యకమే. అయినను మిమ్ము శ్రమ పెట్ట వలెనేమో యని జంకుచున్నాఁడను.

రామా—నీ వట్లు తలంప వలదు. ఇందు మా కెంత మాత్రము ను శ్రమ లేదు. గాన విద్య మాకు బాల్య పరిచితము. కాని విధి కృత్య నిర్వాహణము నందు శ్రమ గలుగుట సహజమే. కాని యట్లని వేను దీ యుట «అల్లా» యాదేశము నతిక్రమించుట గాదా?

(అని యొక గీతము బాడుచు ఫిడేలు వాయించును)

అగ్బ—హాయి హాయి! మీ గాన వైదుష్యము వర్ణనీయము!

గీ. భక్తి రస బంధురమ్మయి, వర్ణనీయ
కంబు కంఠోదితమ్మయి, కరము శ్రావ్య
మైన యంత్ర స్వరమ్మున లీన మగుచుఁ
గౌతుకము గూర్చె నౌర! మీ గీత మెంతొ.

రామా—అగ్బర్! ఇంకను వినుము.

(అని మఱియొక గీతము బాడును)

అగ్బ—మహాత్మా!

గీ. ఔర! మందర మధ్యమ తారకమ్ము
లనెడి మిట్ట పల్లమ్ముల యందు శ్రావ్య
మైన రావమ్ముతోడ మీ గాన లహరి
త్వరిత గతిఁ బాఱుచుఁ బ్రమోద గరిమఁ గూర్చె.

రామా—మఱియొక గీతము నాలింపుము. (అని పాడుచున్నది)

అగ్బ—హాయి హాయి!

(అని యానంద పారవశ్యముచేఁ గన్నులు మూసికొని తాళము వేయుచున్నాఁడు)

రామా—(తనలో) ఇదే సమయము. (అని ఫిడేలు నొక్కచోఁ బాఱవైచి గుప్తముగఁ దెచ్చిన కటారిచే నగ్బరుని బొడువఁ బోవు చున్నది)

అగ్బ—(తనలో) పాట వినఁబడ దేమి చెపుమా? (అని కం డ్లు తెఱచి చూచి మాత్రముతో) "ఆఁ! ఆఁ!" యని రామాబా యి చేతనున్న కటారి నూడఁ బెఱికికొని) ఓ వేషధారీ! నీ వెవఁడవో చెప్పెదవా లేదా?

రామా—ఓ ఢిల్లీశ్వరుఁడా! నీ వడుగ నక్కఱలేదు. చెప్పెద వి నుము. ఏ మహారాజ్యము వెంట వెంటఁదండోప తండములుగా వచ్చి దారుణ సంగ్రామము గావించినను మహమ్మదీయుల పాలు కాలేదో యట్టి మేవాడురాజ్యమును పాలించుచున్న వీరాధివీరులును యోధాన యో ధులు నగు శ్రీ జగమల్లమహారాజు గారి ధర్మపత్ని యగు రామాబాయి యని నన్నెఱుంగుము. మఱియు నీ ప్రాణములను దీయ వచ్చిన నన్ను సంహరించి నీ పగఁ దీర్చికొనుము.

అగ్బ—ఓ కాంతా! నీవు నా ప్రాణములను దీయుటకు వచ్చిన

దానవేయైనను నీవు స్త్రీ నగుటచే నీ యపరాధమును మన్నించితిని. అనుపమానమైన నీ గాన విద్యా నైపుణ్యమునకు మెచ్చితిని. కావున నీ కేమి కావలయునో కోరు కొనుము.

రామా—ఓ యవనుఁడా! నీవు నా గాన విద్యా నైపుణ్యమునకు మెచ్చినను మెచ్చకున్నను నేను నీ ప్రాణములను దీయుటకై వచ్చియున్న దాన. నేను నా కృత్యమును నెఱవేర్చు కొనుటలోఁ గృతార్థురాలను గాలేక సంపూర్ణముగ నీ చేతఁ జిక్కితిని. నిన్నంతె మొందించుట కే నెంత ప్రయత్నించినను దైవేచ్ఛ వేఱొక రీతి నుండుటచే నా యుద్యమము విఫలమైనది. ఒకవేళ నా యుద్యోగము కొనసాగని యెడల నేను మరణించుట నిశ్చయమని యెఱింగి యుండియే వచ్చితిని. కాని యజ్ఞానము చేఁగాదు. సత్పథసంచారులమైన మాకు విరోధి వగు నిన్ను వధించుటకుఁ బ్రయత్నించుట మాకు ధర్మము. కాని నా దురదృష్ట వశమున నీకుఁ జిక్కిపోయితిని. చింత లేదు. నిన్ను యమ సదనమున కంపి వచ్చెదనని మావారితో బీరములు పలికి వచ్చితిని. అట్టి యెడ భగ్న ప్రయత్ననై మానవంతులగు రస పుత్ర వీరుల మొగముల నే నెట్లు చూడఁ గలను? కావున సంశయింపక నన్నుఁ గడ తేర్పుము. అదియే నా కోరిక.

అగ్బ—నిర్భయమై, గంభీరమై ధారాళమగు నీ వక్తృత్వమునకు మెచ్చితిని. నీ శౌర్య ధైర్యము లెంతయుఁ బ్రశంసనీయములు. మీకేను శత్రుఁడను. విరోధి నగు నన్నుఁ గట తేర్ప మీరు ప్రయత్నించుట దోషము గాదు.

రామా—నిన్ను రూపు మాపుటకై వచ్చి నా దురదృష్టవశమున నీచేఁ జిక్కిన నన్నుఁ గడతేర్చుటయు నీకు దోసము గాదు.

అగ్బ—నీవు పురుషుఁడనైనచో నట్లే. కాని కోమల హృదయులగు లేమలను వధించుట కీశ్వ రాజ్ఞ లేకుండుటచే నాకుఁ జేతు లాడవు. నా

యాజ్ఞ లేకుండుటచే నా భటుల చేతు లాడవు. ఇంక మానవతివగు నీ వ్వింత మొందించుకొట్లు?

రామా—ఓ అక్బర్! స్తోత్ర రూపకములైన క్రూర నానావిధ ప స్నిథములైన పలుకులచే నా హృదయవేదన మేల కావించెదవు? నీ క రమున ధగధ్ధగాయమానమై వెలుంగుచున్న యీ కటారిచే నీ తుచ్ఛ శరీరము నుండి ప్రాణములను దొలఁగించి పుణ్యము గట్టు కొనుము.

అక్బ—ఓ కాంతా రత్నమా! నీ వెంత చెప్పినను వినకున్న దాన వు. నీ దారుణ వచనములు నా కర్ణపుటమును జిల్లులు వోఁ గొట్టుచు న్నవి. నీ మాటల నాలకించుట యందు నాకు వైముఖ్యము గలుగు చు న్నది. ఇప్పటికైనను మీరు సంధి కొడంబడెద రేని మీ మీ పరాక్రమ ములకుఁ దగినట్లు గౌరవించెదను.

రామా—ఓ యవన వీరుఁడా! మానధనులైన క్షత్త్రియ వీరులు నీవు చేయు స్వల్ప మర్యాదల కాశించి నిష్కళంకమగు తమ కీర్తిని మంటఁ గలుపుకొనరు. నిశ్చయమైన మాటఁ జెప్పెద వినుము.

గీ. బ్రతికి యున్నంత వఱకును రాజపుత్త్రు
లహిత నృపులకు సామంతు లగుట కల్ల
అడలి బెదరింపులకు మాన మెడలఁ జేసి
కప్పము నొసంగుటయు నంత కంటెఁ గల్ల.

ఇన్ని మాట లేల? నీ యెడ మహాపరాధమును జేయ నెంచిన నా ప్రాణములం బుచ్చుకొనుము.

అక్బ—ఎన్ని విధములఁ జెప్పినను నీ వా కోరికను మానకుంటివి. కానిమ్ము. అక్బరు నీతి లేని వాఁడు కాఁడని మీ వారి కెఱుంగ నిమ్ము. (ద్వారము దెసఁ జూచి) ఎవఁడురా అక్కడ?

సేవ—ఆజ్ఞకై వేచి యున్నాఁడ మహాప్రభూ!

అక్బ—ఈ ఫకీరు నొక పల్లకిలోఁ గూర్చుండఁ బెట్టి సగౌరవముగ్గా గఁ జిత్తూరు కోటలో విడిచి వచ్చునట్లు సేయ మానసింహున కాజ్ఞ యని తెల్పుము.

సేవ--చిత్తము. మహాత్మా! దయ సేయుఁడు.

రామా--(తనలో)

గీ. అక్బరుని గూర్చి వచ్చెద నంచుఁ గూర్మి
భర్తతోఁ బీరములు వల్కి వచ్చియుంటిఁ
జెప్పి నట్టు లోకింతైనఁ జేయకుండఁ
గటకటా! నాథు మొగ మెట్లు గాంచు దాస?

(అని యందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది ద్వితీయాంకము.

శ్రీ ర స్తు.

సాహసిక రాజపుత్రియము.

తృతీయాంకము.

[సంగ్రామ రంగము.]

(జగమల్లమహారాజు, వాచస్పతి ప్రవేశించుచున్నారు)

జగ--వాచస్పతీ!

వాచ--మహాప్రసాదము స్వామీ!

జగ--ప్రభాతము కావచ్చుచున్నది. కోట యెల్లెడల మన సైన్యమును గోటను జుట్టు ముట్టి మహమ్మదీయ సైన్యమును బరస్పర జయాభిలాషలతో సంకుల సమరమును జేయుటకు సిద్ధముగ నున్నవి. యుద్ధము ప్రారంభించి యారు దినములైనది. కాని యిరు వాగుల యందును ధైర్యోత్సాహములు తరిగి పోక క్రమ క్రమ ప్రవర్ధమానము లగుచున్నవి. మన సైనికులను గాంచి మహమ్మదీయులును, మహమ్మదీయ సైనికులనుగాంచి మనవారును విజృంభించుచున్నారు. కాని యీ దారుణ సంగ్రామమున కంతమెప్పుడో తెలియకున్నది.

వాచ-- మహారాజా! ఈ మహా సంగ్రామమింక నెన్నెన్ని దినములు జరుగుచుండినను నుండునుగాక. కాని రాజపుత్రవీరులు మాత్రము ప్రాణములనువిడుచుటకైన సమ్మతింతురు గాని రణరంగమును విడుచుట కంగీకరింపరు. ఎన్నిదినములు పోరినను రవంతయు ఫలములేక విసిగివేసా

రి మహమ్మదీయులే యిట నుండి కదలి పోవలెను.

జగ—ఔను. మన భటు లట్టి వారే. వారి తెగువ యీ యా
ఱు దినములనుండియుఁ జూచుచునే యున్నారము గదా? వాచస్పతీ!

గీ. కొంకు విడనాడి ముందు దూఁకుటయె గాని
అడఁగి వెన్కకు నడుగైన నిడుట లేదు;
ఎత్తిన కరాసి రిపు వీరు నీల్గఁ జేయు
చుంటయే గాని యసిఁ బోవు చుంట లేదు.

కాని మంత్రివరా! ఈ యాఱు దినములలో మన సేన యెంత గతిం
చినది?

వాచ—దేవా! మన సేనలో నిరువది వేల భటులు మ్రగ్గిరి.

జగ—అబ్బా! ఆఱు దినములకే యింత కడతేఱినదా? రి
పు సైన్యములో నెందఱు గతించిరో తెలిసినదా?

వాచ—చిత్తము. నిన్నటి రేయి మాయావి యగు మురళీధరు
నంపి తెలిసికొంటిని. రిపుసైన్యములో ముప్పదినాల్గు వేలు గతించిరఁట!

జగ—ఇంతవఱకును మన భటులు చక్కఁగనే పని చేసినారు. కా
ని మన భటు లెంత పరాక్రమవంతు లైనను మన మా యక్బరు నదిరిం
చుట కొండతోఁ దగరు తాఁకి నట్లున్నది.

వాచ—మహారాణా! రిపు సైన్య మతిశయముగ నున్నదని మన
ము వెఱతుమా?

జగ—వెఱచుటా? ఎంత మాట పల్కితివి! ఈ కాయము సుస్థి
రము గాదు గదా? ఇఁక భయమేల?

(తెరలో భేరీ ధ్వని)

జగ—(ఆలకించి) అల్లదే భేరీ ధ్వని యైనది. తురకలు యుద్ధ
మారంభించినారు. మంత్రివర్యా! నిముసము క్రిందట నత్యంత నిశ్చలము

నై యున్న వాహిని యిప్పు డెంత యల్లకల్లోలముగ నున్నది!

వాచ—ఆహా!

శా. భేరీ రావము మిన్ను ముట్టఁగను యుద్వేల ప్రమోదమ్మునన్
బోరన్ మేకొనియున్న యుగ్రాశ్వదళమ్ముల్ పేర్చి యొక్కుమ్మడిన్
ఘోరాకార యుగమ్ము భాతి మది పున్నాగ స్వయమ్ముల్బలా
హా! డీకొని యుద్ధమున్ సలుపు నత్యాశ్చర్య మేపారఁగన్.

జగ—అద్దిరా! వాచస్పతీ!

గీ. కరము నావేశముఁ బరస్పర జయాభి
లాషులై ప్రాణహానిఁ గలంపఁ బోక
కరమ్మునఁ బోరు నా వీరవరుల
శౌర్య ధైర్యంబులను జూడు సచివవర్య!

(తెరలో)

మేలు సదాశివరాయా! మేలు! నీ పరాక్రమము ప్రశంసనీయము!

జగ—(ఆలకించి) ఈ కంఠధ్వని నా ప్రాణేశ్వరి దని తోఁచు చున్నది. (చూచి) అదిగో నా జీవితేశ్వరియే. ఆహా!

చ. పొలఁతియె యయ్యెఁ బూరుషుని పోల్కి హిజాగును గట్టమైన క
తకమును నెక్కి వాగయును దాల్చి కరమ్మున ఖడ్గమూనియున్
బలువుగ రాజపుత్రులకుఁ బౌరుషముం గలిగించుచున్న యీ
చెలి తులలేని యొక్క జగజెట్టిని బోలి ముదమ్ము గూర్చెడిన్.

వాచస్పతీ! పలువురుచేడియ లూడిగముఁ జేయుచుండ సమస్తసౌఖ్యముల ననుభవించు చుండ వలసిన యీ ముద్దుగుమ్మ నిష్కారణ కలహకార ణుఁ డగు నగ్బరు దురాశ నంది మాపై దండెత్తి వచ్చుటచే సంగ్రామ ము సేయవలసి వచ్చెఁ గదా? కటకటా! ఈ తురుష్కులు తాము సుఖ పడఁ జాలరు. ఒరులను సుఖం పడనీయరు.

వాచ—మహారాజా! కానిండు. దైవ యోగ మనిలంఘ్యము. ఈ సమస్థానము నాక్రమించు కొనుట కిది వఱకనేక తురుష్కులు ప్రయత్నించిరి గాని రాజపుత్రులు దృఢ దీక్షా సంపన్నులగుటచే స్థిరముగ లోఁబరచు కొనఁ జాలక పోయిరి. ఇఁక ముందు నట్లే జరుగును. కాని రాజపుత్ర కాంతల నిట్లు క్షోభ పెట్టుచున్న యీ తురుష్కు లెప్పటికైనఁ దగిన ఫలము ననుభవింపక పోరు.

జగ—ధర్మమను నది యున్న యెడల దాని జయమున కొక్కొక్కపుడు విఘాతము గలిగినను దుద కదియే జయించును. అన్యాయ విజయ మస్థిరము గాని సార్వ కాలికము గాదు. ఐహిక సౌఖ్యము లాభాసములు గాని సత్యములు కావు. అట్టి యెడఁ బ్రాపంచిక సౌఖ్యముల కాశపడి యన్యాయమున కొడిగట్ట నేల?

(అప్పుడు రామాబాయి ప్రవేశించుచున్నది)

రామా—ప్రాణేశ్వరా! ఇచ్చట నేమి చేయుచున్నారు?

జగ—చేయుట కేమున్నది? ఇరు వాగులు సంకుల సమరము గావించుచున్నవి. నేఁ డేమో గాని నా మనము మందర ఘూర్ణిత మహార్ణవము వలె నున్నది.

రామా—ఏమది? వాచస్పతీ! కారణ మేమా గ్రహించితివా?

వాచ—అమ్మా! వేఱె కారణ మేమున్నది? కుసుమ కోమలులగు తమరు పురుష వేషమును ధరించి కఱకుఁ దురకలతోఁ బోరుచుండుటఁ గాంచుటచే మహారాణావారి హృదయ మట్లు సంక్షుభిత మగు చున్నది!

రామా—ప్రాణేశ్వరా! అదియేనా మీ చింతా కారణము? నేను కష్ట పడు చుంటి నని మీ రెంత మాత్రమును విచారింప వలదు. ఎంత కష్టపడి యైన శూర శిఖా మణులగు మీ కర్థాంగి యనిపించుకొన వలెనను మహోత్కంఠతోఁ బోరాడు చుండుటచే నాకీ యుద్ధరంగ వీరవి

హార మానంద ప్రదముగనే యున్నది. అదియుఁ గాక, స్త్రీలు కష్టము ల నోర్వఁ జాలరని మీరు తలంప వలదు.

గీ. అంతిపురి నున్న సతుల హృదంతరములు
కుసుమముల కంటె నత్యంత కోమలములు
పాలికలన నున్న ముద్దుగుమ్మల మనములు
కనఁగ వజ్రాలకంటెను గర్కశములు.

కావున నేను కష్టపడుచుంటినని మీరెంత మాత్రమును విచారింపవల దు. ఒకవేళఁ గష్టమే యగుఁ గాక. కష్ట సమయముల యందుఁ బతిని విడిచి యుండుటయు సుఖ సమయములయం దనుసరించి యుండుటయు సతీధర్మమా! పతి కష్టమే సతి కష్టము. పతి సౌఖ్యమే సతి సౌఖ్యము. సతీ పతులకు భేద మున్నదా? ప్రాణేశ్వరా! విచారమున కిది యదను గాదు. రండు. మన వీరులకుఁ బ్రోత్సాహము గలిగించి వత్తము. (తెర వైపుఁ జూచి) ఏమీ! రాజపుత్త్ర వీరులను జెల్లాచెదరుగఁ బా అఁద్రోలు నా వీరుఁ డెవ్వఁడు చెపుమా?

జగ—(చూచి) ఏమీ వాని పరాక్రమము! వాచస్పతీ! వాఁ డెవ్వఁడై యుండును?

రామా—(ఆత్రముతో) మానసింహుఁడు మానసింహుఁడు. వాచస్పతీ! ఇంకను జూచెద వేమి?

వాచ—మహారాణీ! ఇదే మానసింహాధముని గూల్చి వచ్చెద.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

జగ—దేవీ! అద్దురాత్ముఁడు మానసింహుఁడా!

మ. అరరే! యెంతటి క్రూర కర్మునిఁ డమలంబై పూజ్యమై పౌరుపా
కరమా క్షత్రియవంశ మెంతయు వెలుంగం బుట్టి, వైరి క్షమా
వర మత్తేభ మృగాధిపుండయి రణ ప్రావీణ్యుఁడై హైందవే

తర భూమీశ్వరు లెంకలై స్వకులముఁ ధ్వంసమ్ము గావించెదరుగా.

రామా—అగ్బరునకు సామంతుఁడగుట వలన మానసింహునకు మనతోఁ బోరక తీరదు. కాని యొక విషయమున మానసింహునిఁ దలంచికొనినను నాయొడలావాద మస్తకమును గంపించును.

గీ. ఉత్తమ క్షాత్ర కులమున నుద్భవించి
తురక వానికిఁ గూర్మి సోదరి నొసంగి
కులము విడనాడి మర్యాదఁ గోలుపోయి
తిరుగుచున్నాఁడు నీచుఁడై తురకఁ గూడి.

జగ—దేవీ! మానసింహుని మేనత్త నగ్బరు పెండ్లియాడలేదా? అగ్బరుతోఁ దనకిట్టి ప్రబల సంబంధము లుండుట వలననే మానసింహోద్ధముఁడు రాజపుత్రులమీఁదికి దూసికొని వచ్చుచున్నాఁడు.

రామా—ఛీ! ఛీ!! క్షత్రియకులమున నుద్భవించియు నాకాంతలు తురకలతోఁ గాపుర మెట్లు సేయుచున్నారో! ఆహా! విధి సంకల్పము!

సీ. గోవులఁ గన్నఁ ద్రెక్కొను తురుష్కుఁడు నాఁ
డాలఁ గొల్చెడి రాచ గోల యద్ది
విగ్రహారాధన వెక్కిరించును వాఁడు
విగ్రహమ్ములఁ గొల్చు వెలఁది యద్ది
విప్రవర్యులకుఁ బెన్వెతలు గూర్చును వాఁడు
ద్విజులఁ బూజించెడి తెరవ యద్ది
కరము నాసక్తితోఁ గల్లు ద్రావును వాఁడు
కలు గాంచి రోసెడి కలికి యద్ది
గీ. కఠిన హృదయుఁడైన కటుకుఁ దురక వాఁడు
కుసుమకోమల మతి రాచ గోల యద్ది

అరయఁ గలదన్నిటను భేరమట్టి యెడలఁ
గటకటా! యిర్వురకు నెట్లు కలిసె నొక్కొ.

జగ—ప్రాణేశ్వరీ! ఇఁక న తుచ్ఛరాంధ్ర ప్రసంగమును జాలింపుము.

(తెరలోఁ గలకలము)

రామా—ఏమి యీ కలకలము?

జగ—దేవీ! ఆకలకల కారణ మేమో చూచి వచ్చెద నుండుము.

(అని నిష్క్రమించు చున్నాఁడు)

రామా—అన్నా! ఎవరి తోడను గయ్యము దలపెట్టి కొనక కుల క్రమాగతమగు రాజ్యమును నిశ్చలముగఁ బరిపాలించు చుండ దురాశా పీడితుఁడై యక్బరు దండెత్తి వచ్చి దేశ ప్రజల కలఁజడిని జీవితేశ్వరునకు మనః క్లేశమును గలిగించె గదా యని నేను వగచుచుండ నేను యుద్ధము సేయ వలసి వచ్చె గదా యని ప్రాణేశ్వరుఁడు నా కొఱ కెంత పరితపించుచున్నాఁడు! కటకటా! ఇదివఱకు మాకును దనకును స్నేహ సంబంధము గాని వైరి సంబంధము గాని లేక యున్నప్పుడీ యక్బరు నిష్కారణముగ మా పై నేల దండెత్తి రావలెను? పరాక్రమ లవ దుర్విదగ్ధుఁడై వచ్చినాఁడు. వచ్చి మా కంఠములలోఁ బ్రాణము లుండఁగా నీ కోటను స్వాధీనము సేసి కొనఁ గలఁడా? ఏమీ! రాజపుత్రులు వీని కంత చులకనగాఁ గాన్పించుచున్నారు కాఁబోలును! కానిమ్ము. మానధనులగు సిసోదియా వంశము వారితోఁ బోరుట యాట గాదని యక్బరు గ్రహించుఁ గాత!

(తెరలోఁ గలకలము)

రామా—ఏమి యీ కల కలము? (చూచి) మేలు సదాశివ రాయా! మేలు!

చ. ఇదె ననుయమ్ము సుమ్ము యన నీశ్వరు బంటులు నిన్నెదిర్చియుక్
గనము సేయఁ జాలక రయంగా దిగఁ జూచుచు న్నవాఁ: దు
ర్మను లగు వారిపైఁ గనికర మ్మను మంతయుఁ జూపరాదు; బు
ద్ధ్యనర్పశమ్ము మేరు వడిఁగ్రుంపుము గ్రుంపుము శత్రుసేనలన్.

(మఱలఁ దెరలో)

ఓరోరీ! తుచ్ఛులారా! మీరు రిపువు గా దింకొక నలువురు రండు.

గీ. సంశయింపక చను దెంచు సంగరమున
కిరువు రైనను మువ్వురైన నేవు రైన;
గాని యసురుల పై నాన మాను కొనుఁడు
క్షత్రియుని గెల్వఁగా నీకు శక్యమగునె?

రామా—(ఆలకించి) ఎవరిదీ కంఠ ధ్వని? (చూచి) అ న్నా! తురుష్కు లెంత దుర్మార్గులు? ఒక్కనితో నిరువురు పోర సమ కట్టు చుండిరిగా? శివకుమారా! వెఱవకుము. వెఱవకుము. ఓరోరీ తు రుష్కాధములారా!

క. నిలుఁడు నిలుఁ డీర్ష్య రొక్కట
ఖలులారా! యొక్క వీరుఁ గదిసి పరమ్ముల్
సలుపం బోచ్చెదరే? యెం
దుల కేగెద రింక మిమ్ముఁ గ్రుంచెద నిపుడే.

(అని లోనికి నిష్క్రమించు చున్నది)

(అప్పు డతి వేగమున మాన సింహుఁడు ప్రవేశించుచున్నాఁడు)

మాన—ఆ యధముఁ డింకను వెన్నంటి వచ్చుట లేదు గదా?

(అని వెను దిరిగి చూచు చున్నాఁడు)

(తెరలో)

చ. సరి సరి! పాఱిపోయెదవు శౌర్యమెయియ్యది మానసింహ! యం

బరు నకు రాజ వంట! యగబర్బరపాలుని మంత్రి వంట! యు ర్వర నిను బోలుశూరుఁడు పరాక్రమవంతుఁడు సున్నయంట! యే దిర భవదీయశౌర్యము! మదిన్ బుయిలోటము లేదె యోడఁగన్.

మాన--(తనలో) అద్దిగా! వాచస్పతి పరాక్రమము! పెక్కు యుద్ధములు సేసితిని గాని నే నిట్టి పరాక్రమవంతు నెందును జూచి యుండ లేదు. వాచస్పతి శౌర్యాగ్ని బడబాగ్ని వలె దుస్సహమైనది. ఆహా! అనేక వీరులం గూల్చిన వాఁడ నయ్యు నేఁ డీ వాచస్పతితోఁ బోరఁ జాలక పాఱిపోయి వచ్చితిని. కానిమ్ము. ఎప్పటి కైన వీని యంతము గ న్గొని తీరెద.

(తెరలో)

ఓరోరీ. క్షత్త్రియ కుల కళంక! మానసింహాధమా! ఎందుఁ బోయెదవురా?

చ. నిలు నిలు పాఱిపోక రజనీ పతి కేతను పక్ష పాతివై
కులము సెడంగ; గౌరవము గోల్పడ క్షత్త్రియ వీరు లెల్ల తో
దలలను వాల్ప సిగ్గునఁ; బ్రతాప లవమ్ములఁ గన్న గానకే
చెలయుచు సంచరించు నిను జీల్చెద ఘోర తరాసిచే నసిన్.

మాన--(విని యులికిపడి తనలో) ఆ కంఠ ధ్వని జగమల్లునిది వలె నున్నది. స్వర్గమున కరిగినను సవతి పోరు తప్ప లేదని నట్లు వాచస్పతితోఁ బోర నోడి పాఱిపోయి రా నింతలో మఱల జగమల్లుఁడు డీకొన వచ్చుచున్నాఁడు. కానిమ్ము. వీనితో నొకింత పోరి చూచెదఁ గాక.

(అప్పుడు నిలు నిలు అను పద్యమును జదువుచు
జగమల్లమహారాజు ప్రవేశించుచున్నాఁడు)

మాన--ఓరీ! భార్యాభుజ బల సంపద్గర్వాంధ!

ఉ. వారును వారుఁ బల్కు గరువంపు నుడుల్ విని వారి పోలికన్

ధీరము లాడఁ జొచ్చితివి భీతి వహించెద నంచు నెంచి; యో
రోరి; వివేకహీన! వినవో గిరిధైర్యుఁ డటంచు నెప్పుడున్
మారుత మెంత వీచినను మందర శైలము త్రుళ్లి యాడునే?

జగ—ఛీ ఛీ! సిగ్గులేక యింకను నా యెదుట నిలిచి ప్రేలు చుంటివా? ఔను. నీకు సిగ్గెక్కడదది? నీక కాదు. నీ యబ్బకుఁ గూడ సిగ్గు లేదు. ఓరీ తులువా!

గీ. మున్ను నీ తండ్రి యగ్బరు భూమి పతికి
భీతిలి సహోదరి నొసఁగి పెండ్లి చేసెఁ;
జైత్రకాచారమును నెడఁ బాయ లేక
చెల్లెలి సలీమునకుఁ బెండ్లి చేసి తీవు.

ఓరీ! నిన్ను మానసింహుఁ డని పిలుచుట తప్పు. మఱెట్లు పిలువ వలె నన?

చ. కడు నభి మానముం గలిగి క్రాలెడి వంశము నందుఁ బుట్టుటన్
గడు నభిమానవంతుఁడవు గాఁ గల వాఁడ వటంచు నెంచి తా
లెడఁదల; మానసింహుఁడని యెల్లరుఁ బిల్చిరి గాని; గ్రామ సిం
హుఁ డనుచు నిన్ను బిల్చునెడ నొప్పెడినంతయు సార్థకాఖ్యమై.

మాన—ఓరీ! ఆత్మశ్లాఘా పరాయణా! నీ వాచాలత్వము మేర మీఱుచున్నది. ఇఁక నేను సహింపను. కాచుకొనుము.

జగ—అహా! ఏమి నీ పౌరుషము! ఇఁక నన్ను సహింప వేమి? పాపము! ఓరీ! పరాక్రమ లవ దుర్విదగ్ధా! నన్ను సహించుటకు నీ వెంతటి వాఁడవు? దేవ బ్రాహ్మణ గోహింసా పరతంత్రుఁడగు కటకుఁ దురక వానిని శరణు వేఁడిన నీవు నొక వీరుఁడవేనా? నీ కాలు లాలకించిన నొక్క వ్రేటున నీ కంఠ ముత్తరింప వలెనని బుద్ధి పొడము చున్నది. కా

ని నీ చరిత్రము జ్ఞప్తికి వచ్చి నప్పుడు నీపై నవ్యాజానురాగము గలుగు చున్నది. ఏమన?

చ. గరువము గోలుపోయినను, శాత్రవము మాసిన సౌఖ్య మందు లే
ధర జనియించి యుంటకుఁ బ్రధాన ఫలమ్మనుచున్ దలంచియున్
దురకకుఁ గూర్మి చెల్లె నిడి తోరపు సౌఖ్యము లందుచుంటి; సం
గరమున నిన్ను ద్రుంచుటకుఁగా మనసొప్పక యున్న దక్కటా!

మాన—ఏమీ! నాపై నిర్హేతుక జాయమాన కటాక్షము! వీరాధి వీరుని వలెనే ముచ్చటించు చుంటివే! నీ పౌరుషము గలుంగని వారెవరు?

చ. అతుల పరాక్రమ క్రమ సమన్విత శూర కులమ్ము నందు ను
ప్పతిఁ గని యుంటఁ జేసియును బ్రాకట శౌర్య బలాతి ధైర్య సం
యుత యగు నాతి భర్తవయి యుండుటఁ జేసియు ద్రుళ్లుసల్కులీ
గతిఁ జెలరేఁగి ప్రేలెదవు గాని పరాక్రమ మింత యున్నదే?

ఓరీ! వీరంమన్యా! ఇన్ని మాట లేల?

గీ. బల పరాక్రమ ములకేమి వచ్చెఁ గాని
నయ దలఁచి చెప్పుచుంటిఁ దథ్యముగ వినుము
ఎన్ని నుంతైన నభిమాన మున్న యెడల
నిలిచి పోరుము లేకున్నఁ దొలఁగి పొమ్ము.

జగ—నీ పరాక్రమ మేమో చూతమేదీ కత్తిఁ గలుపుము!

(ఇరువురుఁ బోరుదురు. కొంత తడవునకు మానసింహుఁడు పాఱిపోవును)

జగ—ఓ వీరాధి వీరా! నీ మేనల్లుని సాయము వేడఁ బోవు చుంటివా?

(తెరలో)

ఓహో! రాజ పుత్త్ర వీరులారా! విజృంభింపుఁడు విజృంభింపుఁడు.

జగ—(అలకించి) అదిగో వాచస్పతి యిట్లే వచ్చు చున్నాఁడు.

(అప్పుడు వాచస్పతి ప్రవేశించు చున్నాఁడు)

వాచ—దేవా! మానసింహుఁ డెంతటి వీరుఁడో యను కొంటిని. కాని వానిది మేకపోతు గాంభీర్యమని యెఱుంగఁజాలక పోయితిని. ఛీ ఛీ నేఁడు సిగ్గులేని వానితోఁ బోర వలసి వచ్చె.

జగ—(ఆశ్చర్యముతో)ఏమీ! సచివాగ్రణీ! వాఁడు నీతోఁ గూడఁ దల పడెనా? నాతోఁ బోరఁ జాలక వాఁడిప్పుడే పాఱిపోయి నాఁడు సుమా!

వాచ—ఏమీ! మహారాజా! మీతోడను బోరెనా? దేవా! మానసింహు నంతటి తులువ లేఁడుసుఁడీ! కానిండు. నేఁడు వానికి రెండపజయములు కలిగి నవి!

జగ—మేలు. వాచస్పతీ! మేలు! అద్దురాత్ముని విషయమున నేఁడు వినవలసిన మాట వింటిని.

(తెరలోఁ గలకలము)

జగ—(అలకించి) ఏమి యీకలకలము? (చూచి) వాచస్పతీ! ఆ కలకలమునకుఁ గారణ మేమో తెలియ కున్నది. చూచి వచ్చెద నుండుము.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

వాచ—(తనలో) అన్నా! నేఁడొక పాఱుబోతుతోఁ బోర వలసి వచ్చెఁ గదాయని నా మనము పరి పరి విధములఁ గొట్టుకొను చున్నది. జనశ్రుతివలన మానసింహాధముండు వీరాధి వీరుఁడు కానోపునని వానితోఁ దల పడితిని గాని యింత భీరుఁడని తెలిసి యుండిన మార్కొనుటయే మానియుందును. అక్కటా! నేఁడెంత మోసపోయితిని!

(తెరలో)

హా! హతోస్మి! హతోస్మి!!

వాచ--(ఆలకించి యులికిపడి) ఈ కంఠ స్వరము మహారాజు గారిది వలె నున్నదేమి చెప్పుమా! (చూచి) ఏమిది హఠాత్తుగ మహారాజుల్లు కూలినాఁడు! దేవా! ఏమి యీయుపద్రవము!

(అని శీఘ్రముగఁ దెరలోనికి నిష్క్రమించు చున్నాఁడు)

ఇది తృతీయాంకము.

శ్రీ ర స్తు.

HYDERABAD DN. 1923 ...SHA NILAYAM

సాహసిక రాజపుత్రి.

చతుర్థాంకము.

[సంగ్రామ రంగము.]

(జగమల్లమహారాజు మృత కళేబరము చెంత విచారముతో
వాచస్పతి ప్రవేశించు చున్నాఁడు)

వాచ — హా! మహారాజా! ఆశ్రిత కల్పభూజా! నిరుపమాన తేజోరాశీ! అయ్యో! మామకపోషకా! నశ్వరమగు నీ దేహమును విడిచి యానంద నిలయమున కరిగితివా? కట్టా! నీ కెట్టి మరణము సంప్రాప్తించెను! నిజసైన్యపరాక్రమక్రమము నరయుచు నిశ్చలముగ నొకచో నిలిచియున్న నీపై దొంగతనముగ బాణమును విడుచుట కా మహమ్మదీయ పాతకునకుఁ జేయెట్లాడెను! అక్కటా! ఈ తురుష్కు లెంత దౌష్ట్యమున కొడిగట్టినారు! అయ్యో! ధర్మపరావతారా! అక్రమమగు నీ యకాల మరణము నీ కేల ప్రాప్తింపవలెను! ఓ సర్వేశ్వరా!

మ. ఘన భక్తిం నిను గొల్వ నట్టి దిన మొక్కండైన లే; దన్య కాం
తను దల్లిం బలెఁ జూచు వాఁ డెపుడు డెంద మ్మందు సద్భక్తితో
మను మార్గమ్ముఁ బరిత్యజింపకయె సామ్రాజ్యమ్ముఁ బాలించె న
ట్టి నరాధీశ్వరు నిట్లు చేసితివె తండ్రీ! దీనకల్పద్రుమా!

ఓ దేవా! పాపాత్ములకు జయము గూర్చెదవు. ధర్మ మార్గ ప్రవ

ర్తకుల కపజయము గల్గించెను. నీ కిది తగునా? ఇప్పు డీ మే
రాజ్యము నేమి సేయఁ దలంచితివి? మహారాజు ‹‹ తురకలతో సంధి
యక కంఠములోఁ బ్రాణము లున్నంత వఱకు యుద్ధమే చేసెద ››
నాచేఁ జేతిలోఁ జేయి వేయించుకొని నాఁడు! మహారాణికిఁగూడ ‹‹
వరులతో సంధి సేయక జీవితాంతము వఱకుఁ బోరాడు ›› మని సం
ము నొసఁగినాఁడు. పరులకు సామంతులై దను నపయశము సిసో
యా వంశము వారికిఁ గలుగ నీయవలదని మహాభారమును నా
పురపై మోపినాఁడు! రాణి యేమిచేయునో తెలియదు. సైనికులు
ల్లి వెను దీసెదరో, తను ప్రభుని జంపిన పగఁ దీర్చుకొనఁ బ్రయత్నిం
గో యూహింపరాదు. మహారాజు ప్రాణములు విడుచు వఱకును
గావస్థలోనున్న యీ మహాసంగ్రామవిజయ మిప్పుడు తురుష్కుల
గు ననియే తోఁచుచున్నది. జయ మెట్లైనను నే నియ్యెడఁ జేయ
లసిన పని యేమో తెలియకున్నది. కటకటా! నా కెట్టి దురవస్థ
సించినది.

(తెరలో)

ఓహో! రాజపుత్ర వీరులారా! విజృంభింపుఁడు విజృంభింపుఁడు!
దే సమయము. చంపుఁడు. దేవ బ్రాహ్మణ గోహింసా పరతంత్రుల
తురుష్కులను జంపుఁడు చంపుఁడు.

వాచ — (ఆలకించి యులికి పడి తనలో) మహారాజు పడిన
ర్త మహారాణి కింకను దెలియ లేదు. ఆ సాధ్వి యింకను సైనికుల
ప్రోత్సాహము గలిగించు చున్నది. (ముందుకుఁ జూచి) అదిగో
మహిళావతంస మిట్లే వచ్చుచున్నది. కటకటా! మహారాజు పడిన
ర్త నా సతీమణి కే నెట్లు చెప్పుదును? ఓ యీశ్వరా! కోలం బెఱి
చు మిషచే మహారాజు ప్రాణములను నా చేతనే తీయించితివి. ఇప్పు

మహారాణి కమంగళ వార్త గూడ నా చేతనే చెప్పింపఁ దలఁచితివా? కష్టా! నీ చెయిదముల కడ్డు లేదు.

(అప్పుడు రామాబాయి ప్రవేశించుచున్నది)

రామా—వాచస్పతీ! నీ వట్లు కుందుచుంటి వేమి? ఆ పడియున్న వారెవరు? నీ వట్లు వగచెద వేల?

వాచ—హా! మహారాణీ! ఇఁక నేమున్నది?

(అని శవము దెసకుఁ జూచుచున్నాఁడు)

రామా—(శవము దెసఁ జూచి) హా! నాథా!

(అని మూర్ఛిల్లుచున్నది)

వాచ—కటకటా!

గీ. కనఁగ దేవేరి నామాట వినెనొ లేదొ
కాంతు మృత కళేబరమును గనెనొ లేదొ
అక్కటా! యంతలోన హా యనుచు నేలఁ
గూలె హతమూల మైనట్టి కుజము పోల్కె.

అయ్యో! మహారాణి యవస్థం గనిన నా హృదయము వ్రక్కలై పోవుచున్నది! కష్టా! దేవేరి యింకను దెప్పిరిల్ల కున్నది. ప్రాణములు కడఁబట్టి యుండవు గద?

రామా—(మూర్ఛనుండి లేచి) హా! జీవితేశ్వరా!

చ. యవనుల నుగ్గు సేసెడి దళాధిపతిన్ బురికొల్ప నేఁటి న
య్యావసరమందునిల్చి యిట నాహవముంగనుచుంటి వెంతొ యు
త్సవమునఁ; గ్రచ్చరన్ దిరిగి త్వత్పురి సన్నిధిఁ జేరునంత ని
ష్ఫవిది రణావనీస్థలినిఁ బ్రాణములన్ విడనాడితే కటా!

హా వీరాధివీరా! అయ్యో? ప్రాణేశ్వరా! ఏ కాంత సంతతము నీ చెంత లేకున్నఁ బెన్నిధిఁ గోల్పోయిన పేద చందంబున స్వస్థత లేకుండు

వో, యే కాంతను “ మరాళగమనా! నీ ముఖేందు మండల దర్శనము చే నా హృదయ జలధి యెంతయు నుప్పొంగు ” నని బుజ్జగింతువో, యే కాంత పరాక్రమ లేశమును, నిష్కళంకాభిమానమును గాంచి “ అరా శకుంతలా! నీవు క్షత్త్రియ కుల భూషణురాలవై సిసోదియా వంశ మెంతేని వెలుంగఁ బుట్టిన తేజోరాశివి సుమా ” యని కొండాడెదవో, యే కాంత నిన్నే సర్వముగా నెంచి శక్తివంచన లేకుండ నీ పాద పద్మములను బూజించుచున్నదో, యట్టి నీ సేవకురాలైన రామాబాయి యిదిగో వచ్చియున్నది.

ఉ. అక్కట! ప్రాణనాథ! నను నాఁసి నంతన హర్ష మాత్మలో
నెక్కొన నాదరమ్ము మెఱు నెయ్యముఁ జూపవు; లేఁత నవ్వు నీ
చెక్కులఁ జెంగలింప దయ చిప్పిలు కన్నులు విచ్చి వేడ్క నా
ప్రక్కకుఁ జూడవేమి యొక పల్కును బల్క విదేమి వల్లభా!

రాచ—(తనలో) కట్టా! ఏమి నా దురవస్థ!

గీ. రాణి సుంతైన శోకింప మానకుండె
నడలకుఁ డనంగ నాకు నోరాడ కుండె
వైరి సైన్యము పేర్చి పైఁ బడుచు నుండెఁ
జెల్లరే! యిప్పుడే నేమి చేయువాఁడ?

రామా—హా! త్రిభువన పరాక్రమధారేయా!

సీ. కలలోన నైన నవ్వులకైన నా మీఁద
నింతైనఁ గోపించి యెఱుఁగ వెపుడు
రాజకీయంపుఁ గార్యములందు నైతము
నా యిచ్ఛఁ గొనకుండ నడువ వెపుడు
కష్టమైనను నాదు కామితమ్మును దీర్ప
లలి యుత్సవముగాఁ దలఁతు వెపుడు

స్వాప్నమైన మదీయ శౌర్యమ్ము నరసి య
మంద సమ్మోదమ్ము నందెదెపుడు
గీ. నన్ను నొకగడె చూడక యున్నఁ బెన్ని
ధానమును గోలు పోయిన వాని భంగి
లేశమైనను స్వస్థత లేక యుందు
వట్టి నీవింక నను బాసి యెట్టు లుందు?

కటకటా! ప్రజాహిత తత్పరా! మన స్వాతంత్ర్యమును హరింప వచ్చిన యక్కొగుని జయించెదవు. ప్రజలు తులలేని సౌఖ్య సంతోషముల నందఁ బెద్ద కాలము మేవాడు రాజ్యమును బరిపాలించెద వనుకొంటిని గాని మమ్మిట్లగాధమగు నాప త్సముద్రమున ముంచి వైచెద వని కలలోనైనఁ దలపోసి యుండలేను. నిర్భాగ్యురాల నగు నేను నీ శర్థాంగినై యుండ నీకట్టి భాగ్య మెట్లబ్బును!

(తెరలో)

హా జనకా!

రామా—(ముందుకుఁ జూచి) అయ్యో! ముద్దు బిడ్డలారా! ఇంకెక్కడి జనకుఁడు!

(అప్పుడతివేగమునఁ జంద్రావతీ లీలావతులు ప్రవేశించి తండ్రి మృతకళేబరముపైఁబడి హా జనకా! యని మూర్ఛిల్లుచున్నారు)

రామా—హా నాథా!

సీ. ఏవ్వారిఁ బొడఁగన్న నింతింత యనరాని
ముద మంది యుప్పొంగి పోవుచుందొ
యెవ్వారిఁ గని పుత్ర్ర హీనుల మనుమాట
కల్ల యంచును నుల్ల సిల్లుచుందొ

ఎవ్వాని సామర్థ్య మీక్షించి రాజ్యమ్ముఁ
బాలింపఁ గలవంచుఁ బలుకుచుందొ
ఎవ్వాని యుద్ధనైపుణి మీక్షించి క్షాత్ర తే
జో మహిమ లంచుఁ బ్రస్తుతి సలిపెదొ
గీ. ఎవాని నిష్కృపా పాత్రులై యెసఁగుచుండు
దుష్ట నికరాళి పుత్త్రిక లగుచు దెంచి
ఘోరముగ సంగరాగ్ని చున్నారొ లిరిగా!
మాన్ప వేమి? నోరార మాటాడ వేమి?

త్రిబా—(మూర్ఛ నుండి లేచి) కటకటా! నేఁటి ప్రొద్దున యుద్ధ సన్నద్ధుఁడవై మా జననికిఁ మ్రొక్కుటకు వేచి యున్న యెడ నేనును మ్రొక్కఁ దీవించి ఓహో నాయనలుగు బిడ్డలారా! మిన్న మన్న గానక విహరించి వచ్చున్న శత్రువులను నేఁటితోఁ గాలుఁ ద్రొక్కెద నని నీవు చెప్పిన మాటలే మాకుఁ గడి మాట లాయెనా? అయ్యో! పుత్త్రికా వత్సలా!

గీ. జనక! మే మెప్పుడైన హాస్యమ్ము గిక్క
యున్నఁ బరి పరి విధముల నున్నాలి చేయు
విపుల నీ నెరిగోఁ బుని నేఁడు చూడఁడఁ
గనఁగాఁ గన్నార నైనను గనవదేమి?

చంద్రా—నా! జనకా! మా శౌర్య సాహసములం గాంచియును సంగీత సాహిత్య వైదగ్ధ్యము సరసియుఁ బలికి తేటలను జూచియు సమం దానంద కందళిత హృదయార వింద్రుఁడవై మము బుజ్జగించు చుండెడి వాఁడవు? అయ్యో! ఇఁక మముఁ గాంచి యానందించు వారెవరు? మమ్మ న్నాకి కప్పగించి పోయితివి! కటకటా! మాకెట్టి దురవస్థ ఘటిల్లించి నది!

రామా—హా! వీరాధి వీరా! వైరి యోధాన యోధ శుష్క విపుల విపిన దావానలా! అయ్యో! జీవితేశ్వరా!

7/52

సీ. అతి సమ్మానమున నోరారఁ బ్రేమమునఁ బ్రా
ణేశ్వరీ యని పిల్చు టింక లేదు
రాజకీయంబుఁ గార్యములనీ యాలోచ
మ్మెనుంచుఁ బృచ్ఛించు టింక లేదు
ఎలమి నాయుద్ధకౌశలముఁ గాంచి వహవ్వా
రే యంచుఁ గొండాడు టింక లేదు
మెలఁతి వయ్యాను విద్య మించితి నన్నంచు
నెంతేనిఁ గొని యాడు టింక లేదు
గీ. యుక్తిపై యుక్తి నాలించి భక్తిఁ జూచి
శౌర్యమును జూచి నా సాహసమ్ము గాంచి
యాప్సితముఁ దీర్చి నన్బ్రోచు టింక లేదు
కటకటా! నాకికఁ బ్రపంచకమ్మె లేదు.

చంద్రా—హా జననీ! భువనైక పతివ్రతా మణీ! మన మీ యాపత్సముద్రమును దాఁటు టెట్లో గదా?

రామా—అయ్యో! వెఱ్ఱివానా! ఇంకను మన మీ యాపత్సముద్రమును దాఁటుటా? ఇఁక మనము దాఁటఁ బోవు నది వైతరణియే.

వాచ—కట్టా! అమంగళము ప్రతిహత మగుఁగాక! అమంగళము ప్రతిహత మగుఁగాక. మహారాణీ! క్షత్రియ కుల భూషణులగు మీ రట్లు పలుకఁ దగునా?

రామా—ఓ వాచస్పతీ! ఇంకను క్షాత్రమా! వెఱ్ఱివాడా!

గీ. ధవుఁడు లేనట్టి సతికిఁ బ్రతాప మేల?
ప్రాణ పతి లేని గరితకు రాజ్యమేల?
మగఁడు లేనట్టి చెలి కభిమాన మేల?
నాథుఁడే లేని కాంతకు క్షాత్ర మేల?

కావున నిశ్చల చిత్తముతో నేను నా జీవితేశ్వరుని సన్నిధి కరిగెద. నీ వేమియు ననక యూరకుండుము.

(అని యాత్మహత్యఁ జేసికొనుటకుఁ గత్తి నవరించుచున్నది)

చంద్రి,—లీలా—జననీజనకులు లేని మాకీ హేయపు బ్రతుకేల?

(అని కటారులచేఁ బొడుచుకొనఁ బోవుచున్నారు)

వాచ—ఆఁ! ఆఁ! మహారాణీ! నీ ప్రాణేశ్వరుని యాజ్ఞను జవదాఁటెదవా? ఓ రాజపుత్త్రికలారా! మీ జనకుని దిరస్కరించెదరా?

రామా—(ఆత్మహత్యఁ జేసికొనుట మగాని) ఏమీ? వాచస్పతీ! నా ప్రాణేశ్వరుఁడు ప్రాణములను విడుచునప్పుడు నాకేమైన యాన తిచ్చెనా?

వాచ—మహారాణీ! త్వరపడిన నే నేమి చెప్పవాఁడ? మహారాజు మీ మీఁద గొప్ప భారము నుంచి పోయెను.

రామా—నా భర్త నాకెద్దియో విధించి పోయెనని యెఱుంగఁజాలక యకృత్యమును జేయఁ బూనితిని. వాచస్పతీ! జాలమేల? నా నాథుని కడపటి పల్కులను వినిపింపుము.

చంద్రి—వాచస్పతీ! మా తండ్రి మా కేమియుఁ జెప్పలేదా?

వాచ—అమ్మా! మీకుఁ దగిన మాటలు చెప్పినాఁడు.

లీలా—ఏమి చెప్పినాఁడు? యుద్ధము సేయుఁడని చెప్పెనా లేదా?

వాచ—అమ్మా! అంత త్వరపడిన నే నేమి చెప్పఁగలను?

చంద్రి—త్వరపడ నక్కఱలేదు. మా జనకుఁడు మా కేమేమి చెప్పెనో నెమ్మదిగనే చెప్పుము.

రామా—తండ్రి సందేశము నాలింపఁ ద్వరపడుచున్న నా ముద్దుబిడ్డలకే ముందుఁ జెప్పుము.

వాచ—ఓ రాజపుత్త్రికలారా! ఆలకింపుఁడు. “ ఓ పసికూనలా

రా! మీ పెండ్లి పేరంటములం గావించియు మీ సుఖ సంతోషములం గాంచియు నానంద వార్ధి నోలాడు భాగ్యము నాకు లేదు. నే నిప్పు డవ్యయమైన శాంతి స్థానమునకుఁ బోవు చున్నాఁడ. మీ కేను చెప్ప వలసిన దేమియు లేదు. వివేక ధురీణురాలగు మీ యమ్మ యాజ్ఞానుసారము ప్రవర్తింపుఁడు " అని మహారాజు మీకుఁ జెప్పుమనియెను.

చంద్రా--చెల్లెలా! వింటివా జనకుని సందేశము?

లీలా--అక్కా! వినుట కేమున్నది? ఏమేమో చెప్పెను గాని యుద్ధ విషయము మాత్రము చెప్పలేదు. మనము పోరఁ జాల మనుకొని యెఁ గాఁబోలు!

చంద్రా--సోదరీ! అట్లు గాదు.

సీ. కత్తిచేఁ బట్టి చక్రమ్మట్లు దిర్దిర
గరిడీ సేయుటఁ దాను గాంచ లేదొ
గురివెట్టి శరమున గుర్తును వేగఁ దా
టించు నెప్పుడు దాను గాంచ లేదొ
అలరుచుఁ గృత్రి మాహవ రంగమునఁ బేర్చి
సంచరించుటఁ దాను గాంచ లేదొ
వీరనారి యటంచుఁ బేర్వడ్డ జననితో
మించి పోరుటఁ దాను గాంచ లేదొ

గీ. ప్రజ్ఞఁ గన లేదొ రాజ్య తంత్ర మ్మెఱుఁగమొ
చలము సాధించు రాచ కన్నెలము గామొ
కటకటా! మన తండ్రి సంగరము సేయ
సెలవు నీయని కత మేమొ తెలియరాదు.

లీలా--అక్కా! ఇంతవఱకును మన మెన్నఁడును జనకుని యాజ్ఞను జవ దాఁటి యెఱుఁగము. కాని యిపుడు మాత్రము జవదాఁట వలె

ను. ఏమనఁ?

గీ. చాలఁ గాలము నుండి కష్టముల నెల్ల
నోర్చి నేర్చితి మొక్కఁటె యుద్ధ విద్య;
ప్రబల సంగ్రామ మిప్పుడు సంప్రాప్త మయ్యె
నిపుడు గాకున్న వినియోగ మెప్పు డింక?

చంద్రా—చెల్లెలా! అట్లుగాదు. మనల నమ్మ యాజ్ఞ చొప్పునఁ బ్రవర్తింపుఁ డని జనకుఁడు విధించెఁ గదా? కావున జననినే యుద్ధము సేయ సెలవు గోరుదము.

లీలా—అమ్మా! మాకుఁ గూడ యుద్ధము సేయ సెలవొసఁగుము.

రామా—బిడ్డా! మీ జనకుఁడు నాకేమి విధించెనో వినవచ్చెనా?

చంద్రా—మా జననికిఁ జెప్పుమనిన తండ్రి గారి సందేశమును వేగ వినిపింపుము.

వాచ—మహారాణీ! ఆలకింపుము. "ప్రాణేశ్వరీ! నేటితో నా యాయుర్దాయ మంతమైనది. మహమ్మదీయ సైన్యము నుండి వచ్చిన యొక క్రూర నారాచముచే నేను ప్రాణములం దొఱంగుచున్నాఁడ. ఈ యుద్ధపుఁ బరిణామమును గన్నులారఁ గాంచు భాగ్యము నాకు లేదు. నా యర్ధాంగ లక్ష్మివైన నిన్ను జూచు భాగ్యము గూడ నాకు లేదు. నా మరణమునకు నీ వెంత మాత్రమును విచారింప వలదు. అట్లయిన నాకు సద్గతి గలుగును. నా యందు నీ కెట్టి భక్త్యనురాగము లున్నవో పరీక్షింపఁబడు కాలము వచ్చినది. నా మృతికిఁ గారణుఁ డక్బరు. కావున నక్బరు నీకుఁ బ్రబల శత్రుఁడు. అట్టి శత్రుని విషయమున నెట్లు ప్రవర్తింప వలెనో రాజ పుత్త్ర కాంతవగు నీకుఁ జెప్ప నక్కఱలేదు. అయినను జెప్పఁ జూచున్నాఁడను. జయాపజయములు దైవాధీనములు. సిసోదియా వంశము వా రింత వఱకుఁ బరులకు సామంతులై కప్పము నొసంగు

నంతటి నైచ్యమునకుఁ బాల్పడి యుండలేను. అట్టి సర్వాంశము వారికిఁ బరులకు సామంతులైనను నపయశమును గలుగ నీయకుండు భారము నీయందున్నది. ఇంకొక రహస్య మిది. రాజ్యము పోవుఁ గాక. ప్రాణమే పోవుఁ గాక. ఎట్టి యవస్థ తటస్థించినను సంధి కొడంబడఁ గూడదు. అట్లయిన నా మనస్సునకు శాంతి కలుగును. క్షత్రియ స్త్రీ వగు నీవీ యుత్కృష్ట కార్య నిర్వాహణము నందు వెనుదీసెద వని తలంపను. కాని "యీ కార్యము నీ విధి కృత్యము సుమా" యని మాత్రము మఱి యొకసారి చెప్పుచున్నాను. ఇంకొకటి. మన యనుంగుఁ బుత్రికలైన చంద్రావతీ లీలావతులకుఁ బెండ్లి పేరంటములం గావించి వారి యానందమును గాంచి యానందించు భాగ్యము నాకు లేదు. నీ విప్పుడు చేయుచున్న దారుణ సంగ్రామమున నీకు సంభవింప నున్న జయాపజయముల కనుగుణముగ మన ముద్దు బిడ్డలను బాలింపుము. క్షత్రియ కాంతవును బతివ్రతవు నగు నీ కింత కంటె నధికముగఁ జెప్పనక్కఱలేదు" అని.

రామా—సచివవర్యా! నా జీవితేశ్వరుఁ డింతటి కార్య నిర్వాహణ భారమును నాపైఁ బెట్టెనని యెఱుంగ లేక పోయితిని. రాజ్యము పోయినను ప్రాణము పోయినను సంధి కొడంబడక కంఠములోఁ బ్రాణములున్నంత వఱకు సంగ్రామమునే సేయుమని నా నాథుం డాజ్ఞాపించెను గాక! కానిమ్ము.

గీ. విభుని మదియందు శాంతిని వెలయఁ జేసి
రఘు సిసోదియా వంశ పావనత నిలుప
క్షాత్ర తేజమ్ము మిగులఁ బ్రకాశ మంద
నగ్బునిఁ ద్రుంతుఁ బ్రాణేశు నాజ్ఞ కలిమి.

చంద్రా—జననీ! మాకుఁ గూడ సెలవిమ్ము.

రామా—ఓ నా ముద్దు బిడ్డలారా! సర్వమునకు సేనుధిడ మీ

రు కష్ట పడనేల?

చండాలి—అన్నా! అట్లు గాదు. (ఆత్మగతోక్తి)

లీలా—తల్లీ! ఇన్ని యేల చెప్పెదవు? మాకు శౌర్య
తయ యనియా, ప్రతాపము తక్కువనియా, ధైర్యము కొ
యా నీ తలంపు? అట్లైన నీవీ చతురంగ బలముల తోడను
సత్తముని తోడను వెనుక నుండుము.

మ. ప్రథితాస్మద్ప్రథ బాహువిక్రమ కళా ప్రావీణ్య మేపా
ప్రధనక్షోణితలమ్మునన్ రహి విహార మ్మొనగావింతు
మ్మథవాహార్య నిపాత మాత్రమున భీమప్రక్రియన్ నిర
బుధి ఘూర్ణిల్లెడి పోల్కె యానన బలాంభోరాశి ఘూ

రామా—లీలావతీ!

గీ. ధైర్య మధికమ్ము బలియుర శౌర్య మరయఁ
గలదు మీకెంత యైనను గాని; కష్ట
సములఁ బడు దాన నే నుండ సౌఖ్య వితతి
ననుభవింపక మీకేల యని యొసర్ప?

లీలా—ప్రియ జననీ! అట్లైన మాకీ యుద్ధ విద్య నేల
రి? మేము కష్టపడకుండ సౌఖ్యముల ననుభవింప వలయునని
యైనచో మాకీ విద్యలన్ని టిని నేర్పింపక రాణివాసమునం గట్టి
చో నజ్ఞానాంధ కారమునంబడి సౌఖ్యరూపక కష్టముల ననుభ
మీ కోరికఁ దీర్చిన వారమగుదుమే!

రామా—ఓ ముద్దుబిడ్డా! ఇంత మాత్రేమునకు న న్నే
దవు? (అర్థోక్తి)

లీలా—

గీ. బలము, శౌర్యమ్ము, ధైర్యము కలదు గాని

సమరమును జేయ మా కిష్టమ్ము లేదు
అనుచు మమ్ముల నిందించు కొనక యకట!
జనని! నీ వ్వనసేల నిష్కారణముగ?

వాచ—రాజపుత్త్రీ! నిష్కారణముగ నిక్లేల పరుష భాష లాడెదవు? ఇంకను రాజ పుత్త్రికలగు మీరు సైతము పోరవలసిన ఆ వసరమాసన్నమై యుండలేదు అట్టి యవసర ముపస్థిత మైనచో స బలిమాలి మీచే యుద్ధముఁ జేయించెదము.

చంద్రా—వాచస్పతీ! నీవు కల్లపొల్లుమాటలచే మమ్మేలయు పఱచెదవు? మేము యుద్ధము చేయవలసిన యవసరమింకను రా

గీ. ఆలముఁ బ్రియ జనకుండు గూలె నకట!
సభము భీతిల్లు చుండెను తాల్మి దక్కి
మించి వైరి వీరులు విజృంభించు చుండ్రి
సమకురు నె యింత కన్నను సమయ మరయ.

లీలా—అదియుఁగాక, వాచస్పతీ! “రాజ పుత్త్రికలగు సైతము పోర వలసిన యవసరము తటస్థించి యుండ లేద” ని వ మా యాధిక్యము గలుగఁ జేయుచుంటివి!

గీ. మంత్రి! మేవాడు రాజ్య సీమమ్ము లందుఁ
గల ప్రజ లెల్ల మే మేలికలము గాని
వసుధ నెల్లఱ చేతఁ గైవారములను
గనెడి స్వాతంత్ర్యమునకు లెంకలమె గామె?

కావున మా యక్క చెప్పి నట్లిప్పుడు మేము పోరవలసిన సమ

రామా—నా పెన్నిధానములారా! ఇంత వఱకును మీ మాట నతిక్రమించి యుండఁగరు గదా? ఇప్పుడీ యొక మాటః ఉ గౌరవింపుఁడు.

గీ. అరులపైఁ బడి నాదు సాహసమును గడ
వఱకుఁ జూపెగ; నా కోర్కె వ్యర్థమైన
నగ్నిలోఁ బడి మీదు సాహసము నంతఁ
జూపుఁడీ! ప్రజ లెల్లను స్తుతి యొనర్ప.

చంద్రా—చెల్లెలా!

గీ. కలదు శౌర్యమ్ము దెంతైనఁ గలదు బలము
కలదు సాహస మెంతేనిఁ గలదు తాల్మి
ఎట్టి శౌర్యాదు లుండిన నేమి? లోభి
వాని ధనమట్లు మన కున్న వాఁడి యెపుడు.

లీలా—అక్కా! ఇఁక మన కిక్కడ నేమి పని యున్నది? గృహమునకుఁ బోయి యొక మూలఁ గూర్చుందము రమ్ము.

(అని యిరువురు కోపముతో నిష్క్రమింతురు)

రాణీ—వాచస్పతీ! ఇంకను జాలమేల?

ఉ. తమ్ము విచారమున్ దొఱఁగి; లీలఁగ ఖడ్గముఁ జేతఁ బట్టి, చి
త్తమ్మున నిశ్శంకమగు ధైర్యము దాల్చి బిరాన; దుష్ట మా
ర్గమ్మున నా మనోహరుని ప్రాణము బాపిన సూడు దీర్ప రా
రమ్ము మహాహవమ్మున నరాతి గణమ్ముల మట్టు వెట్టఁగన్.

వాచ—మహారాణీ! నేను సిద్ధముగ నున్నాఁడను.

రాణీ—వాచస్పతీ! నా శరీరమునందలి కుడిభాగము నా భర్తది గావున నా ప్రాణేశ్వరుని ప్రచండ కరవాలమును నాకుడిచేతఁ బట్టి యుద్ధముపై వెడలెద. ఈ నడుమ నెవరైన శత్రు లడ్డినచో నాతుచ్ఛుల నస్మత్కరవాలమున కెరచేసెద. రమ్ము. (అందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది చతుర్థాంకము.

శ్రీ ర స్తు.

సాహసిక రాజపుత్త్రి యు.

పంచమాంకము.

[మహమ్మదీయ స్కంధావారము.]

(అక్బరు, మానసింహుఁడు ప్రవేశింతురు)

అక్బ--మానసింహా! మన సైనికుల ధైర్యోత్సాహము లెట్లున్నవి?

మాన--సార్వభౌమా! పరాక్రమ లవ దుర్విదగ్ధుండై హిందూ దేశ చక్రవర్తు లగు దేవర వారిని ధిక్కరించి మార్కొనిన యుదయపుర రాణా కూలి పోవ మన సైనికుల ధైర్యోత్సాహముల కేమి లోటు?

గీ. చెనఁటి జగమల్లు కూలుటఁ జేసి హాళి
మీఱఁ జంగు చంగున మన వీర భటులు
కరి కులమ్మున దూఁకు సింగమ్ము లట్టు
లుఱుకు చున్నారు రిపు వీర వరుల పైకి.

అక్బ—ఏమీ? మానసింహా! మేవాడు రాణా కూలినాఁడా!

మాన—చిత్తము, మొదలు నఱికిన యరఁటి చెట్టువలెఁ గూలినాఁడు! ఓ ప్రభువా!

ఉ. ఓ రజనీ కరధ్వజ! నయోన్నత మార్గ మెఱుంగ కుండినన్
ధీర బలాఢ్యులందు గణుతింపఁగ నా జగమల్లు; నిప్పుడా
వీరవరుండు కయ్యమున వీడెను ప్రాణముఁగాన, మీకుఁ గ

రసపుత్ర వీరులిఁకఁ గోరలు పీఁకిన త్రాఁచులే గదా?

(తెరలో)

ఓ పాదుషా పట కుటీర రక్షక భటులారా! జాగ్రత్త జాగ్రత్త. పతి విరహిత యగు రామాబాయి

ఉ. కాఁతుని రూపు మాపిన పగన్ వడిఁ దీర్పఁగ మ్లేచ్ఛ సైనికా
భ్యంతర సీమ[illegible]ం దడరి వాలము ద్రొక్కిన త్రాఁచు మాడ్కి న
య్యాంతకు నంతికమ్మునకు నంపుచు నుండెను బంట్ల; పాదుషా
చెంతకుఁ జేరనీయకుండు చేరఁగ నిచ్చిన గీకు మూఁడెడిన్.

అగ్బ—(ఆశ్చర్యముతో) ఏమీ! రామాబాయి యిట్లే వచ్చుచున్నదా? (ఎదుటఁ జూచి) ఆశ్చర్య మాశ్చర్యము!

ఉ. చూడుము చూడుమద్దెసకుఁ జోద్యము గల్గెడి మానసింహ! య
చ్చేడియ పూరుషుం బలె చెచ్చెర ఖడ్గము ద్రిప్పుకొంచుఁ జెం
డాడుచు బంటులన్ గడు రయమ్మున దూఁకుచు జీవితేచ్ఛయున్
వీడి ననున్ వధించుటకు వేఁ జనుదెంచెడి రక్త నేత్రయై.

మాన—ఔరా! ఏమీ యామె యాధ్గత్యము!

అగ్బ—ఆహా! ఆశ్చర్యము!

గీ. కన్బఁడదు వాము కరమునఁ గల కటారి
గొలకలఁ గాన్పించుఁ గుడి చేతి నున్న కత్తి
చేరఁ బోయిన తురకల శిరము లెల్లఁ
బుడమి పైఁ బడుఁ గొబ్బరి పువ్వు లట్లు.

మానసింహా! మన భటు లందఱు కూలు చుండఁ జూచెద వేమి? ఆమెను బట్టి బంధింపుము.

మాన—చిత్తము. ఇదిగోఁ బోవుచుంటి.

(అని నిష్క్రమించును)

(తెరలో) ఓరోరీ! మానసింహాధమా?

గీ. తులువ! న న్నెవ్వరంచును దలంచు చుంటి?
సంకరము గాని యుత్తమ క్షత్రియాన్వ
యమ్ము వెలుఁగఁ బుట్టిన దాన సుమ్ము నీదు
శౌర్య మింతయు నా కడ సాగిరాదు.

అక్బ—(ఆశ్చర్యముతోఁ దనలో) ఆహా! బాల్యము నుండియు నే ననేక యుద్ధములం జేసితిని గాని యిట్టియుద్ధము నెన్నఁడును జూచి యుండలేదు. ఈ సంగ్రామ మాటితేటిన నాకే భీతి గొల్పుచున్నది.

గీ. అప జయము గల్గు నిపుడు పోరాడ కున్న
మగువతోఁ బోరు సల్పుట తగవు గాదు
సంధి సేయుద మన్నఁ బొసంగ దిపుడు
చెల్లరే! యింక నే నేమి సేయువాఁడ?

(అంత రామాబాయి, మానసింహుఁడు, కొందఱు మహమ్మదీయ సైనికులు ప్రవేశింతురు)

రామా—ఓరీ! క్షత్రియ కుల కలంకా!

గీ. వాలు కేలను ధరియించి వైరి యెదుట
నిలిచి పోరాడ కుండుట నీతిగాదు
ఏల చూచెద వట్లు? నీ కేమయినఁ బ్ర
తాప మున్నచో రవ్వంత చూపు మిపుడు.

మాన—అక్బరు చక్రవర్తీ!

గీ. వదరు చున్నది యీకాంత కదన మనుచు
మాటి మాటికి జత లేని పోటరి వలె
నొక్క నిముసమ్ము నా కాజ్ఞ నొసఁగు మయ్య!
చూపి వచ్చెద నాదు ప్రతాప మింత.

అక్బ—ఏమీ? కాంతతోఁ బోర నన్ను సెల వడుగు చుంటివా?

రామా—ఓరోరీ! మానసింహ పాతకా! నీ వింత సిగ్గు లేని వాఁడ వని యిదివఱ కే నెఱుఁగక పోయితిని. క్షత్త్రియ కులమునఁ బుట్టి యుద్ధము సేయఁ దురుష్కుని సెలవడుగుటకు నీకు నో రెట్లాడెనురా? ఛీ ఛీ! నీచాతి నీచుఁడవు. పాపాత్ముఁడవు. మానాభిమానములు లేని వాఁడవు. నీ మొగముఁ జూచినఁ బాతకము చుట్టు కొనును. ఓరీ! నా యెదుట నుండి తొలఁగి పొమ్ము.

మాన—(నిష్క్రమించుచున్నాఁడు)

రామా—ఓ అక్బర్!

గీ॥ ధైర్య బలశాలివంట! యవార్య శౌర్య
వంతుఁడవుఁట! యభిమానవంతుఁడవఁట!
తురకవీరుని కూర్మి పుత్త్రుఁడవు నంట!
కత్తిఁ గలుపుమి చూతు నీ సత్తువేమొ?

అక్బ—ఓ కాంతా! నీ వబల వగుటచే నీ యాహ్వానము నంగీకరింపఁ జాలను. నీ వబలవే కాకున్న నిన్నే నే నాహ్వానము గావించి యుందును. నీ పతివవే కాకున్న నిట్లు పదర నిత్తునా?

రామా—ఆహా! ఎవఁడో యొక వీరుఁడు "నాకుఁ దోఁక లేదు గాని యాంజనేయుని యంతటి వాఁడ" నన్నాఁడఁట! ఇది యట్లున్నది. ఓ యవన వీరుఁడా! నే నాఁడు దాన నని నీకు సందియ మక్కఱ లేదు. నేను క్షత్త్రియ కాంతను. క్షత్త్రియ కాంత పురుషునితోఁ దుల్యయైనది. ప్రాణము పోవు నేమో యని నాకు భీతి లేదు. ప్రాణము నిల్చెనా? నిన్ను గెలిచి ఢిల్లీని వశము చేసికొని యఖండ సామ్రాజ్య మ్మంతయు విలాసముగ నేలెద. ప్రాణము పోయె నేని నక్షయ శాంతి స్థానమున నఖండానంద లహరి నోలలాడు చున్న నా ప్రాణేశ్వరునిం గలిసికొనియెద.

పంచమాంకము.

కావున సంగర మన్న నైనను నాకు సంబరమే. కావున పోరం గడం గుము.

అగ్బ—ఓ క్షాత్త్రకులాభరణమా! నీవు క్షత్త్రియ కాంతవైన న య్యెదవు గాక. వీరనారి వైన నగుదువు గాక. నీకు సంగర మన్న సంబ రమైన నగుఁ గాక. కాని హిందూ దేశ చక్రవర్తి నగు నే నతివతోఁ బోరాడు నంతటి నైచ్యమునకు లోఁబడను సుమా!

రామా!—ఏమీ? నీవు హిందూ దేశ చక్రవర్తివా? ఎంత సాహస మెంత సాహసము! ఓయీ! నీ మాటల దారిఁ జూడఁ జక్రవర్తి యన నర్థ మేమో యెఱుంగ నట్లు తోఁచు చున్నది. ఒక దేశమునకుఁ జక్రవర్తి యనిన నా దేశము నందలి సకల ధరావరుల నదిమి కప్పములం గొనుచు నిరంకు శాధికారముం జెల్లించు వాఁ డని గదా? ఏదీ నీ నిరంకు శాధికార మెక్కడ వెలుఁగు చున్నది?

సీ. రణ శూరాలైన దుర్గావతి కడు స్వతం
త్రించి రాజ్యమ్ముఁ బాలించు చుండె
దురక తేఁ డగు విజాపుర నవాబును స్వతం
త్రించి రాజ్యమ్ముఁ బాలించు చుండె
ఘనుఁడైన గోల్కొండ మనుజేంద్రుఁడును స్వతం
త్రించి రాజ్యమ్ముఁ బాలించు చుండె
నీ బందుగులు దక్క నిఖిల రాజన్యులు
మించి రాజ్యమ్ముఁ బాలించు చుండ్రి
గీ. తొడరి స్వాతంత్ర్యమునకు నీతోడ నిప్పు
డత్తి ముదము మీఱ మేము పోరాడు చుంట
తెలియదే యించుకయు? హిందు దేశమునకు
నగ్బరూ! చక్రవర్తి వెట్లాదు వీవు?

అక్బ—ఓ కాంతా! నీవు లోకానుభవములేని దానివలెఁ గాన్పించుచున్నావు. నేను హిందూదేశ చక్రవర్తి యని పిలిపించుకొనుచుండ నీవు చెప్పిన వారందఱును గల పంచుకొని యూరకుండిరి గదా? కారణ మేమి? మాకు జడిసి యేఁగదా? ఇఁక మా సార్వభౌమత్వము నకుఁ గల లోపమేమి? ఇఁక మీరా? జైత్రయాత్రకు బయల్వెడలి వచ్చి "కప్పమ్మునందెదరా యుద్ధము చేసెదరా" యని మే మడుగు వఱకును మూలనే దాఁగి యుంటిరి ఇప్పుడు యుద్ధము చేయుచునే యున్నాము. కొద్దిపాటి సైన్యము గల మీతోఁ బోరుచున్న లక్షాధిక సైన్యము గల మాకే జయము గలుగు నని వేఱే చెప్ప వలయునా?

రామా—ఓహో! ఇదియా నీ సార్వభౌమత్వమునకుఁ గల కారణము? ఎఱుఁగనైతి! నీవు "హిందూ దేశ చక్రవర్తి" యని పిలిపించుకొనుచుండ నితర స్వాతంత్ర పరిపాలకు లెల్లఱు నూరకుండిరా? అనఁగ నీకు జడిసియా? కాదు కాదు. నీకు జడిసియే వారట్లుదాసీనులై యున్నారని తలంచి యుప్పొంగి పోవుచుంటివి. వారి యుదాసీనతకుఁ గారణము నీవు తెలిసికొన లేక పోయితివి. చెప్పెద వినుము. పిచ్చివాని గతి వక్రము. దాని నాపుట కష్టము. వాఁడు తన యాజ్ఞ వలననే సూర్యచంద్రాదులు తిరుగుచున్నారనియు వాయువు వీచుచున్న దనియు నగ్ని ప్రజ్వరిల్లుచున్న దనియు ననును. ఇవి యవి యననేల? వాఁడీ బ్రహ్మాండమును కాలచక్రము తన యాజ్ఞ వలననే పరిభ్రమించుచున్నదని వాక్రుచ్చును. నీ వట్టి వాఁడవు. కాకున్న నందఱు తమ తమ రాజ్యములను సర్వతంత్ర స్వతంత్రముగఁ బరిపాలించుకొనుచుండ నీ వేల హిందూ దేశ చక్రవర్తి యని పిలిపించు కొందువు? తక్కుంగల హిందూ దేశ పాలకు లెల్లఱు నీ విషయమున నిట్లే తలంచిరి. ఆ హేతువు వలననే వారూరకుండిరి. ఇఁక మన మిప్పుడు చేయుచున్న యుద్ధము సంగతి. మా

ది కోలఁది సైన్యము. మీది లక్షాదిక సైన్యము. అగుటచే మీకే జయము గలుగునా? ఇది పిచ్చి యూహ. ముప్పది వేల ఫౌజు గల వారిమీఁది కీవు లక్షాధిక సైన్యముతో దండెత్తి వచ్చితివి. ఈ సంగతియే మీ వాహిని పరాక్రమ విహీన మని చాటుచున్నది. ఓ అక్బర్!

సీ. జలధిలో నవలీలఁ జరియించు నోడ నిం
　　తనె ముంపఁ జిన్ని రంధ్రమ్ము చాలు
శైల సన్నిభమైన తూల రాశిని గాల్ప
　　నలుసంత యగ్ని కణమ్ము చాలుఁ
గడవంత గుమ్మడి కాయ ముక్కలు గాఁగ
　　వెసఁ జేయఁ జిన కత్తి పీట చాలు
బహుళ సత్కీర్తి విధ్వంసమ్ముగా నొన
　　ర్పఁగ నొక్క దుష్ప్రవర్తనము చాలు
గీ. పెక్కు అతి కష్టమునఁ గూడఁ బెట్టి నట్టి
కాసు నంత వెచ్చింప నొక్కండె చాలు
నట్లె లక్షాధికమ్మైన యట్టి నీదు
సేనఁ బరిమార్ప మా చిన్ని సేన చాలు.

జయాపజయములకుఁ గేవల బలాధిక్యముతోఁ బని లేదు. ఎట్టి సమయము నందును జయాపజయములను నిర్ధారణము సేయుటకు వీలు లేదు. అవి దైవాధీనములు. ఇంతయేల? ఇరుపుర దళములును బోరుచునే యున్నవి గదా? మన మిరువురము గూడఁ బోరుదము రమ్ము.

అక్బ—నే నంగనా మణులతోఁ బోరాడు వాఁడఁ గానని యిదివఱకే చెప్పి యున్నాను.

రామా—అట్లయిన వినుము. నేను పెక్కు సార్లు నిన్ను జంపఁ బ్రయత్నించి యుంటిని. కాని యీశ్వరేచ్ఛ వేఱొక రీతి నుండుటచే

నా ప్రయత్నము లన్నియు విఫలములై పోయినవి.

నా ప్రియ వల్లభుని నీవు చంపించితివి. నా బొందిలోఁ బ్రాణము లున్న యెడల నెప్పటికైన నా నాథుని జంపించిన పగను సాధింపక పోను. కుందేలు వంటింటఁ జొచ్చినట్లు నేను మీ గుడారము జొచ్చితిని. నేను మరణమునకు వెఱచుట లేదు. నా జీవితేశ్వరుని సన్నిధికిఁబోవలె నన్న కాంక్ష నన్ను త్వర పెట్టు చున్నది. కావున నీ భటులలో నెవనికైన నన్ను నా ప్రాణేశ్వరుని సన్నిధి కనుప ననుమతి నొసంగుము.

అక్బ — ఓ కాంతామణీ! ఇంతటి పతి ప్రేమ కలిగి నట్టియు నింతటి యనివార్య శౌర్యము కలిగినట్టియు లేమ వగు నీ మీఁద నా ఖడ్గ మెట్లాడును? నేను శూర పురుషులతోఁ బోరుదునే గాని కోమలుల కొంక ముట్లాడునను దాఁక నీను. వీరాధి వీరుండైన నీ పతి చనిపోయి నందులకు నాకు విచారముగనే యున్నది. అయినను నే నేమి సేయుదును? మీరు లేనిపోని గొడవలు తెచ్చి పెట్టుటచే నింత సంభవించెను. మిమ్ము మా సామంతులుగఁ జేయుట మా పని గాని చంపుట మా తలంపు గాదు. అయినను గతించిన దానికి వగచిన నేమి ప్రయోజనము? ఇప్పటికైనను మీరు నే నన్న రీతిని నాకు వశ్యులయి మెలంగెద రేని యుద్ధము నుమాని వేసి రాజపుత్రులం దఱకు నభయ మొసంగెద.

రామా — ఏమీ? మానధనులగు రాజపుత్ర వీరులను గూడ జాలి దలంచు చుంటివే! క్షత్రియులు నీ కంత చులకనగఁ గాన్పించు చున్నారు కాఁబోలును. అందని ఫలముల కఱ్ఱుల నేల చాచెదవు? అక్బర్! ఎన్ని తడవలు చెప్పినను నీవు మా యభిప్రాయమును గుర్తెఱుంగ నట్లు తోఁచు చున్నది. మఱల నింకొక మాట చెప్పెద వినుము.

ఉ. రాజ్యమె పోవుఁగాక, మఱి రాజ్యము కంటెను నెక్కుడైన సా
మ్రాజ్యమె పోవుఁగాక, మఱి ప్రాణమె పోవును గాక పోరగ—

సజ్యము చేసినట్టి ఘన చాపము నెక్కు-ను డించి వైచి సం
పూజ్య చరిత్రులైన రస పుత్త్రులు భీతిని కప్ప మిత్తురే?

అదియుఁగాక, నా కంఠములోఁ బ్రాణము లున్నంత వఱకు సిసోదియా వంశము వారిని బరులకు సామంతులుగా నుండు నంతటి నైచ్యము నకును, హాయిగ సౌఖ్యాంబుధి నోలలాడు చున్న మా ప్రజలను గ్రూరమగు మహమ్మదీయ పరిపాలనమునకును బాల్పడఁ జేయుటకు రాజపుత్త్ర స్త్రీనైన నేను సాహసింపఁ జాలనని దృఢముగ నమ్మి యుండుము.

అక్బ—ఏమీ? తురుష్క పాలనం బంత క్రూర మైనదా?

సీ. మత భేద మెన్నక మదిని హిందువుల క
త్యున్నతోద్యోగమ్ము లొసఁగి నాఁడ
యవన హిందూ జను లపరాధములఁ జేయ
నొక రీతి శిక్షించు చున్నవాఁడ
యవనుల వల్ల హైందవు లెల్లఁ బొందెడి
బాధల నన్నింటిఁ బాపి నాఁడ
యవనుల కున్నట్టి యధికారములు హిందు
జనులకుఁ గూడ నొసంగి నాఁడ

గీ. అన్యు లాత్మీయులని సుంత యైనఁ దలఁప
హిందువుల్ గొప్ప వారంచు నెఱిఁగి యుంటిఁ
దురక పాలన మందు హిందు జను లొందు
కష్టము లవెవ్వియో సుంత కాంత చెప్పుము.

రాహు—ఓ అక్బర్! నిష్కారణముగ నాత్మ స్తుతిఁ జేసికొనిన పాపమున కేల నొడిగట్టు కొందువు? భూపాలుఁడు తన ప్రజలను సుఖ పెట్టుటయు నొక వింత యేనా?

ఉ. పన్ను లొసంగి భక్తిని సపర్యలఁ జేసెడు నెల్ల లోకులక్

SREE VEMANA ANDHRA ... NILAYAM
HYDERABAD-DN.
1923.

చుంటివి. అట్టి నీ వెన్ని తడవలు నా చేఁ జిక్కినను శిక్షింపక విడిచి పె ట్టినాఁడను. ఈ హేతువు వలననే మీ క్రూరతయు మా సాధుతయుఁ దేట పడు చున్నవి.

రామా—ఏమి యీ వింత! మా ప్రబల విరోధి వగు నీ యుప దేశమును సమ్మతింప నంత మాత్రమున మేము క్రూరులమా? అదియుఁ గాక, మీరు సాధువులా? అద్దిరా! తురకల రాజనీతి!

సీ. వంశ పరంపరా ప్తమగు రాజ్యమ్ముతోఁ
దుష్టి లేకుంట సాధుత్వ మొక్కొ—
నిశ్చలమ్ముగ నేలు నేల రాయని త్రోద
దూరము సేయుటయు సాధుత్వ మొక్కొ—
సమరమ్మున నసంఖ్య జనుల ప్రాణములను
దోలఁగించుటయును సాధుత్వ మొక్కొ—
కలన గన్గొనుచు నొక్కట నున్న నరనాథుఁ
బన్నాడుటయును సాధుత్వ మొక్కొ—
గీ. చెట్ట లేకుండ రాజ్యమ్ము సేయుచుండ
నిగిడి దండెత్తి వచ్చిన పగతుఁ దాఁకి
యుద్ధమొనరింపఁ గ్రూరత్వ మొక్కొ—! యద్ది
రా! తెలియ వచ్చెఁ దురకల రాజనీతి!

అగ్బ—ఇఁక విశేషించి నీతో మాట్లాడుటకు నా కిష్టము లేదు.

రామా—ఔను. అకృత్యము గావించి నప్పు డేమి చెప్పఁగలవు?

అగ్బ—నేను చెప్పవలసిన మాటలు చెప్పితిని.

రామా—ఈ మాటలభిమానధనులగు వీరులు చెప్పవలసినవిగావు.

(తెరలో ఢంకా నినాదము. పిమ్మట)

ఓహో! సైనికులారా!

గీ. పద్మమిత్రుండు పశ్చిమ వార్ధిఁ గ్రుంకె
బలసి దిక్కులఁ జీఁకటు లలముకొనియె
నొకని నొక్కఁడు కాన్పింప కుండెఁ గానఁ
బోరు టిఁక మాని రండు గుడారములకు.

రామా— (తనలో) ఎన్ని విధములఁ బిల్చినను నర్జును పోరునకుం గడంగ కున్నాఁడు. నాతోఁ బోరినఁ జచ్చుట నిజమని యర్జునుఁ డెఱుఁగును. కావుననే మగువతోఁ బోరఁ జనదని వంక బెట్టి మానుచున్నాఁడు. తురకలకు మానాభిమానములతోఁ బనిలేదు. అర్జునుఁ డట్టి వాఁడగుట వలననే యింత రాజ్యమును సంపాదింపఁ గలిగెను. ఛీ! అభిమానము లేక మహాభోగము లనుభవించు వానికన్నఁ బసువు మేలు! అంది నప్పుడు జుట్టు నంద నప్పుడు కాళ్లును బట్టుట తురకలకు సాజము. యవనులు ధర్మాధర్మములను బాటింపరు. తఱిమి నప్పుడు శత్రువుల పట్ల నీచాతినీచమగు కుటిల ప్రవర్తనము గావింతురు. శౌర్యము గల్గియున్నచోఁ గాడుచుకొని చచ్చి పో వలసినంతటి తీక్ష్ణములగు వాగ్భల్లములచే నేనర్జును నొప్పించితిని. కాని యర్జునుఁ డెంత మాత్రమును దన సంగ్రామ భీరుతను వదలుట లేదు! ఛీ! శౌర్యము లేని పిఱికి బ్రతుకు నొక్క బ్రతుకా? కానిమ్ము. ఈ తడవ వాచస్పతి నంపెద. అర్జునుఁడప్పుడును మానవ్రతమును వదల కుండునా?

(అని యందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది పంచమాంకము.

శ్రీరస్తు.

సాహసిక రాజపుత్రులు.

షష్ఠాంకము.

[చిత్తూరు దుర్గము]

(కొందఱు రాజపుత్ర వీరులు ప్రవేశింతురు)

ప్రథముఁడు— నెచ్చెలులారా! నిస్తుల శౌర్యవంతుఁడై, సిసోదియా వంశాభరణుఁడై, ముప్పదివేల వాహినిచే లక్షాధిక సంఖ్యగల వైరి సైన్యము నొక ప్రక్కకుఁ దెచ్చిన యోధాన యోధుఁడగు మహారాజు గతించెను. మహారాజు చేయుచుండెడి సమస్త సత్కార్యముల యందును దోడు నీడవై యుండి మహారాజుతోఁ బోల్పఁదగిన మహామంత్రి వాచస్పతి గతించెను. సేనానాయకు లెల్లరుఁ గూలిరి. స్వదేశ మతగౌరవములను రక్షించుకొనుట కిరువది యెనిమిది వేల భారత వీరులు పూల చెండ్ల వలెఁ దమ శిరఃప్రకరమ్ములను రణరంగమున కర్పించిరి. ఇఁక మన వీరులు రెండు వేలు మాత్రము నిలిచి యున్నారు. ఇట్టి స్థితిలో మనము పోరుటకన్న నగ్బరుతో సంధి సేసికొనుట మేలు గాదా?

ద్వితీయుఁడు—హర హరా! రాజపుత్ర వీరుని నోటనుండి యెట్టి మాటలు వెలువడినవి! ఓ చెలికాఁడా! నీ వంతయు బాగుగనే చెప్పితివి గాని తుదను మాత్రము పొరపడితివి సుమా! జగమల్లమహారాజు మనకుఁ బరమ పూజ్యుఁడు. మేవాడు రాజ్యములోని ప్రజ లెల్లరును నాహార

నిద్రలు మాని "మా పాలింటి పెన్నిధానమును గోలుపోయితి" మని దురపిల్లు చున్నారు. అట్టి మహారాజు నన్యాయముగ మహమ్మదీయులు సంహరించిరి వీరాధి వీరుఁడగు వాచస్పతిని గూడ నట్లే సంహరించిరి. సైన్యము నుగ్గు సేసిరి, మహారాణికిఁ దీరని దుఃఖమును గలిగించినారు. మన పగఁ దీర్చుకొనుటకైన మనము తురుష్కులతోఁ బోర వలదా? దేహము లు నిత్యములా? యశస్సును రక్షించు కొనవలదా?

తృతీయుఁడు—అదియుఁగాక, ఖడ్గముఁ జేతఁ బట్టి మహారాణి మొక్కవోని ధైర్యముతోఁ బోరాడు చుండ "రాజపుత్ర వీరు" లని జగద్విఖ్యాత నామము దాల్చిన మనము పోరాడ కుండుట పౌరుషమా?

ద్వితీ—ఒకవేళ నిప్పుడీ యక్బరుతో నంధి సేసికొనినను మనము రెండువేలు మాత్రమే గదా నిలిచియున్నారము. మఱల మనమింతలోఁ దేఱికొనఁ జాలుదుమా? మన వలనఁ గష్టముఁ గొని యక్బరు దిల్లీకిఁ బయనమై నంతనే మన దౌర్బల్యము నెఱింగి యెవఁడైన మనమీఁదికి దండెత్తి వచ్చిన మన మేమి సేయఁగలము? కోట తురుష్కులకు స్వాధీనము గుట నిక్కము. మన ప్రస్తుత సైన్య సంఖ్య నెఱింగి యున్న యక్బరు సైతము మనము ప్రార్థించినను నంధి కొడంబడు నని నమ్ముటకు వీలు లేదు. కావునఁ బోరుటయే మన కిప్పుడు కర్తవ్యము.

(తెరలో)

ఓ రాజపుత్రులారా! మీ రింక నిచ్చటనే యున్నారా?

తృతీ—(ఆలకించి) అల్లదే మహా రాణి యిట్లు చనుదెంచు చున్నది.

(అప్పుడు రామాబాయి ప్రవేశించుచున్నది)

రామా—ఓ క్షత్త్రియ వీరులారా! ఇంతవఱకును మీరు మా సంస్థానమును రక్షించుటకుఁ గొదమ సింగముల వలెఁ బోరాడితిరి. మీ

కెల్లఱకును మా వంశము నెడలను మేవాడు రాజ్య ప్రజల యెడలను గల భక్త్యనురాగములు ప్రశంసనీయములు. మీ బాంధవులలో ననేకు లీ యుద్ధమున నిహతులైరి. ఇంత చేసినను మనకు జయలక్ష్మి దూరమైన ది. ఎప్పుడు నా నాథుఁడు తురుష్కులచే నన్యాయముగ సంహరింపఁ బ డెనో యప్పుడే జయలక్ష్మి తనను జేపట్టు మహారాజు లేఁడని తురుష్కు ల పాలైనది. ఇంతవఱకును బోరి యిప్పుడు తురుష్కులకు లోఁబడుటకన్న రసపుత్ర వీరులకు హైన్యత గలదా? కావున నిరతిశయ శౌర్యము తో రణరంగమున వైరి వీరులతోఁ బోరాడుఁడు. అదియే క్షాత్ర ధర్మము.

ప్రథ—తల్లీ! మన మిట్లు వ్యర్థముగఁ బోరి ప్రాణములను విడు చుట కంటె నక్బరుతో సంధి సేసికొని రాజ్యమును రక్షించుట మే లు గాదా?

రామా—(అత్యాగ్రహముతో) ఏమేమీ? అక్బరుతో సంధి సే యుటా? మహారాజుని దొంగతనముగ సంహరింపించిన నీచునితో సంధి సేయుమని చెప్పుటకు నీ నోరెట్లాడెనురా? నీ పోషకుని జంపిన పగఁ దీ ర్చుకొనుటకుఁ బ్రాణముల నైన విడువఁ దగిన దని నీకుఁ దోఁపలేదా? ఛీ ఛీ! స్వామిద్రోహీ! రణరంగభీరూ! నీవు నా యెదుట నుండి తొలఁ గి పొమ్ము.

ప్రథమేతరులు—మేము తురుష్కునితోడి సంధి కంగీకరింపము.

రామా—వహవా! అదియే పౌరుషము. మీరు క్షాత్ర ధర్మ ము నెఱింగిన వారు. శత్రుఁ డెంత మంచి వాఁ డయినను మన స్వాతం త్ర్యమును హరింప వచ్చి నప్పుడు వెను దీయక పోర వలసినదే గాని సం ధి సేయఁ గూడదు. మా పూర్వులును మీ పూర్వులు నీ యంశము నే గమనించిరి. వారు తురుష్కులతోఁ బోర వలసి వచ్చి నప్పుడు రాజ్య

ము పోయినను ప్రాణము పోయినను యుద్ధమునే జేసిరి గాని సంధి కొడంబడి యుండ లేదు. మానధనులగు వారు చూపిన మార్గమే మన కనుసరణీయము. క్షత్త్రియునకు యుద్ధము నందుఁ జచ్చుట పెండ్లి యాడుటతో సమానమైనది. సంధి చేసి బ్రతుకుట చావుతో సాటి.

“ హతోవా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీం ”

మ్మని శ్రీకృష్ణుఁ డర్జునున కుపదేశించినట్లు జయింపఁ బడితి రేని వీర స్వర్గమును జూఱ కొందురు. జయించితి రేని “ భూమిలోఁ జిత్తూరు దుర్గము నందలి రసపుత్త్రులే వీరులు. శూరులు. ధన్యు ” లని యనంత యశస్సొందుదురు. సకలైహిక సౌఖ్యముల ననుభవించెదరు.

అండలు—మేమందఱమును మహారాణి కొఱకును మేవాడు రాజ్యము కొఱకును ప్రాణముల యందాశ యుంపక శత్రువులతోఁ బోరాడి భూదేవికి రక్తాభిషేకముం గావించెదము.

రామా—అట్లయిన నిఁక నిట నిల్వకుఁడు. వేగఁ బొండు. విరోధుల విషయమును జ్ఞప్తి యుంచుకొనుఁడు.

గీ. మించి మార్కొని రణము గావించు చోటఁ
దురకలైనను దుద ముట్టఁ ద్రుళ్లినలగు
క్షత్త్రియాన్వయులైనను సమయ వలయు
నుభయులును బ్రాణముల తోడ నుండఁ దగదు.

అండలు——మహారాణి యాజ్ఞ చొప్పున మే మిదే రణరంగము నకుఁ బోవు చున్నారము.

(అని జయ హర, జయ మహాదేవ యని
కోలాహలము సేయుచు నిష్క్రమించు చున్నారు)

(తెరలో)

రామసింగూ! చితులను సిద్ధము చేయించితివా?

రామా---(ఆలకించి తెరవంకఁ జూచి) అదే నా ముద్దుబిడ్డలు క్షత్త్రియ కాంతలతో జహర వ్రతము సేయ నిర్ణీత స్థలము దెసకుఁ బోవు చున్నారు.

(అప్పుడు రామసింగు ప్రవేశించుచున్నాఁడు)

రామ---మహారాణీ! తమ యాజ్ఞానుసారము సర్వము సిద్ధము సేయించితిని.

రామా---సరియే. నీ వేగి యుద్ధ క్రమము నరసి యుద్ధ పరిణామమును మాకుఁ దెలియఁ జేయుము.

రామ---చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు)

రామా---(ముందుఁ జూచి) నా కొఱకుఁ గాఁబోలు క్షత్త్రియ కాంతలు కొంత దట నిలిచి యున్నారు. (అని వారిని సమీపించి) ఓ కాంతామతల్లికలారా! ఆనంద కంటకిత హృదయారవిందలై మన సంకేత స్థలమునకు రండు.

(అని మెల్లఁగాఁ జెలులను సమీపించుచున్నది)

(అప్పుడు చంద్రావతీ లీలావతులు రామాబాయి చెంతఁ జేరుదురు)

రామా---ముద్దు బిడ్డలారా! రండు. (అని వారిని జేరఁ దీసి యెలుగెత్తి) ఓ క్షత్త్రియ కాంతలారా! మన మిప్పు డక్షయ మైన శాంతి స్థానమునకుఁ బోవ ప్రయత్నించు చున్నారము. మన మీ లోకమున ననుభవించిన సౌఖ్యములు సౌఖ్యములు గావు. వైభవములును వైభవములు గావు. అభాసములగు ప్రాపంచిక సౌఖ్యములను వైభవములను మీ మనో దర్పణములం బ్రతిఫలింప నీయకుఁడు. నిర్మల భక్తితో మన యభీప్సితముల నెఱవేర్ప నా సర్వేశ్వరుని బ్రార్థింపుఁడు.

(తెరలోఁ దుపాకులు ఫిరంగులు ప్రేలిన ధ్వని)

రామా---(ఆలకించి) అల్లదే రాజపుత్త్రులకును దురుష్కులకు

సంకుల సమర మగుచున్నది. మీరు నిర్మల చిత్తముతో నుండుఁడు.

(తెరలో)

హా హా! మహారాణీ! ఆయుధములను జేతఁబట్టి పోరుటకు శక్తి యున్నంతవఱకు మనవారు ఘోరముగఁ బోరిరి. కాని రాజపుత్రుల దౌర్భాగ్య వశమున జయలక్ష్మి తురకలనే వరించినది. మన వారెల్లరు నిహతులైరి. తూర్పు ద్వారము చెంతఁ బడిన పీనుఁగుల గుట్టలను దీసివైచి తురుష్కులు కొలఁది కాలములోనే కోటలోఁ బ్రవేశింపఁ గలరు. ఖడ్గ ప్రహార సంజనిత మగు బాధచే నే నింక మాట్లాడఁ జాలకున్నాఁడను. ఇఁక మీ పని మీరు చూచుకొనుఁడు.

రామా—ఓ క్షత్రియ వనితా మతల్లికలారా! మీ పతులును, సుతులును, నన్ను దమ్ములును వీర స్వర్గము నలంకరించిరి. వారి యంశము మీయందుఁ గలదు. ఇఁక నాలస్యము సేసిన మొఁడల వీర కాంతలును వీర మాతలు నగు మీరు మ్లేచ్ఛులచేఁ జిక్కి దూషితలై పోదురు. తురకలకు దాసీలై యుండ వలసి వచ్చును. ధర్మ మనునది యొకటి యుండె నేని మన మా ధర్మ మార్గమునఁ జరియించితి మేని సూర్య చంద్రు లున్నంత కాలము నీ కోట సిసోదియా వంశజుల స్వాధీనమందే యుండును గాక. ఒక వేళ నెప్పుడయినఁ దురకలకధీనమయినచో నీకోట కాదుస్థితి తత్క్షణమునందే తొలఁగి పోవునుగాక. పతివ్రతా మణులగు రాజ పుత్ర కాంతలు పలు తడవలు జహర్వ్రతములు సేయుటచే నతి పూతమైయున్న యీ స్థలమున దేవ బ్రాహ్మణ గో హింసా పర తంత్రులగు యవనులు స్థిర నివాసము నేర్పఱచు కొనఁ గల రేని నిముసములోఁ బుత్ర మిత్ర కళత్రాదులతో భస్మీ భూతులై పోదురుగాక. ఓసోదరీ మణులారా! చితుల పయి నున్న నేతి వస్త్రములకుఁ ద్వరగ నగ్ని ముట్టింపుఁడి. యగ్ని ముట్టింపుఁడి.

(తెరలో) ఇదే ముట్టించితిని.

(మరలం దెరలో) ఢీన్ ఢీన్ ఢీన్ ఢీన్ ఢీన్.

రామా—మానవతులారా! మ్లేచ్ఛులు కోటలోం బ్రవేశించినారు అగ్నిలోదూకుఁడగ్నిలోదూకుఁడు. ఓ జ్వలనా! ఓ సర్వభక్షకా! అజ్ఞతచే మాచే నేమైనం బాపములు చేయంబడియుండినచో వాని నెల్ల దహింపుము. మా యాత్మలను బవిత్రము సేయుము. ఓ సర్వదేవతాంతర సంభూతా! వీతిహోత్రా! వీరమాతలు, వీరపత్నులు, వీరాంగనలు, నిర్మలచారిత్రలు, మామకాశ్రితలు నగు నీ రాజపుత్ర కాంతామణులతోం గూడ నన్ను సకల రాజపుత్రులతో సంతోష లహరి నోలలాడుచున్న నా ప్రాణ నాయకుని చెంతకుం గొనిపొమ్ము. ఓ దేవా! మమ్ము రక్షింపుము.

(అందఱు నగ్నిలో దుముకుచున్నారు)

(అంత ఢీ ఢీ అను రణఘోషముతోం గొందఱు తురక సైనికులు ప్రవేశించుచున్నారు)

ప్రథముఁడు—ఓరా! ఏమీ యీ మంటలు! ఒక్క రజపుత్రకాంతయును గాన్పింప కున్న దేమి?

ద్వితీయుఁడు—ఓరీ! నీ యాశ నిరాశగాను. ఈ వేడిమికి దేహ మోర్వంజాలకున్నది. మంటలు చల్లారిన తరువాత మఱల వత్తము రండు.

ప్రథ—ఔను. ఆదెనకుం బోయిన నొక్క క్షత్రియకాంత యైన దొరకును. అందఱు నగ్నిలోనే బడి చత్తురా?

తృతీయుఁడు—ఏమో మాకుం దెలియదు. త్వరగ నగ్నిలోదూఁకి యందలి క్షత్రియ కాంతల నడుగుము.

(అని యందఱు నిష్క్రమింతురు.)

(అప్పుడు డగ్బరు మానసింహుఁడు ప్రవేశించుచున్నారు)

అక్బ—(ఆశ్చర్యముతో) ఏమి యీ మంటలు! అహా! క్షత్రి

పురుషుల సాహసము! ఒక పురుషుఁడైనను స్త్రీయైనను గాన్పింప

మాన—చిత్తము. సార్వభౌమా! చిత్తోడు దుర్గము నందలి రాజపుత్రులెల్లను నిట్టి బుద్ధిమంతులే. చీమ చిటుక్కుమనిన నెగిరి పడెదరు. స్వపర బలాబలముల నెఱుఁగక యెంత వారినైన నెదిరించి పోరితు రుషులెల్ల రాహవమున మడిసెదరు. స్త్రీలగ్ని ప్రవేశము గావిం అశక్తి దుర్గము లన్న నిట్టివారికే.

అగ్బ—కాని మానసింహా!

[illegible] సన్నిభమ్మయిన సైన్యము గాంచి మనమ్మునందు భీ
తిలి వడిఁ గప్ప మిచ్చెదరు దీమస మొప్పఁగఁ బోరరంచు నేఁ
దలఁచితిఁ; నంతెగాని బల ధైర్య లవమ్మునఁ గన్ను గానకే
కలన నెదిర్చి యిట్లు మృతిఁ గాంతురటంచు నెఱుంగ నింతయున్.

మాన—ఓ హిందూదేశ చక్రవర్తీ! తొలుత మనము కొంత కప్పమును మాత్రమే గోరితిమి గాని యిప్పుడా కప్పమున కంటెఁ బెక్కురెట్లధికాదాయము వచ్చు మేవాడు రాజ్యమే మన పాలయినది. తలవని తలంపుగా నింత రాజ్య మశ్రమముగ లభించుటఁ జూడ మీ సాధుత్వము తేటఁ బడు చున్నది. ఊరక మన మీ సిసోదియా వంశీయుల యవివేకమునకుఁ జింతింప నేల?

అగ్బ—మానసింహా! అట్లుగాదు. ఇప్పుడు మనము చూపిన శాంతమెవ్వరికిని దెలియదు. అగ్బరు క్రూరుఁడని ప్రజలు నన్ను నిందింతురు. కాని యో అంబరు సంస్థానాధీశ్వరా! పాతి వ్రత్యమును రక్షించు కొనుటలో హిందూ స్త్రీలతో నెవ్వరును సాటిరారు. హిందూ స్త్రీలే యుత్తమోత్తమ పతి వ్రతలు. కాని హిందువులకు రాజ్య పాలనము చేతఁ గాదు.

చ. సముఁడగు భూధవుఁ గుఱించి సామము; మించిన వానిఁ గూర్చి దా
నము; వ్యతిరేకుఁడైన జన నాయకవర్యుని గూర్చి చూడ భే
దము; నిటు మూఁడు శక్తులకుఁ దప్పిన దండము సేయుటెల్ల యు
క్తము; తనరాజ్యముఁ నృపతి కాచుకొనందగు నిట్టియుక్తులన్.

(అని యందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది షష్ఠాంకము.

సర్వము సంపూర్ణము.